## ఫీడ్ బై పీపుల్ సంస్థల అధినేత బిషప్ సాధు థామస్ ఆధ్వర్యంలో పాస్టర్లకు నిత్యావసరాలు పంపిణీ

**తెనాలి టౌన్ ఏప్రిల్9(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలోని ఐతానగర్ అయ్యర్ పేటలో గల దివంగత బిషప్ గడ్డం థామస్ ప్రాంగణంలో ఆర్ఈఐ,ఫీడ్ బై పీపుల్ సంస్థల అధినేత బిషప్ గడ్డం సాధు తామస్(జూనియర్)ఆధ్వర్యంలో పాస్టర్లకు బియ్యం పంపిణీ చేశారు.గురువారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో సాధు తామస్ మాట్లాడుతూ, మా చిన్న కుమార్తె రిబ్కా హెలెన్ పుట్టినరోజు సందర్భంగా పాస్టర్లకు సాయం అందించినట్లు చెప్పారు.48 మంది పాస్టర్లకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు.నా కుమార్తెలు,కుటుంబం కొరకు పాస్టర్ లందరూ ప్రార్థనలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా జరిగిన సభకు బిషప్ డాక్టర్ గడ్డం సాధు థామస్ జూనియర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాన్ టైటస్ వాక్య పరిచర్య చేశారు.జాన్ టైటస్ బైబిల్ వాక్య పరిచర్య గావిస్తూ రెబక హెలెన్ అనే మాటకు అర్థం సౌందర్యం తెలివితేటలు గల వ్యక్తి అని తెలిపారు.ప్రభువుని మనసులో నింపుకొని ప్రభువు అందించే సౌందర్య జ్ఞానాన్ని పొందాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.చిన్నారి రెబక హెలెన్ కు ప్రార్థనల ద్వారా ఆశీర్వచనాలు అందించారు.అనంతరం బిషప్ గడ్డం సాదు తామస్ ముఖ్య అతిధులుగా విచ్చేసిన థామస్, బిషప్ జోనతన్, బిషప్ జాన్ టైటస్ లను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రేమ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిషప్ గడ్డం సాధువు థామస్ (జూనియర్) కుటుంబ సభ్యులు,గొల్లపూడి రాజు, బ్రదర్ ఆనంద్ అన్న టౌన్ పాస్టర్స్, ఆర్ ఈ ఐ, ఫీడ్ మై పీపుల్ సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.



## జనగణన పై ఎన్యూమరేటర్లకు శిక్షణా కార్యక్రమం : మున్సిపల్ కమీషనర్

**తెనాలి మున్సిపాలిటీ ఏప్రిల్9(ప్రభాతవార్త):** జనగణన2027 నిర్వహణలో భాగంగా, జనగణన నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించేందుకు, ఫీల్డ్ ట్రైనర్స్ ద్వారా ఎన్యుమరేటర్లకు మరియు సూపర్వైజర్లకు జన గణన సాధనాల వినియోగంపై మూడు విడతలుగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో, పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డు గుప్తా పీజీ కాలేజ్ నందు ఏప్రియల్ 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొదటి విడతగా ఏప్రియల్ 9 10 11 తేదీల్లో రెండవ విడతగా ఏప్రిల్ 15 16 17 తేదీల్లో అదేవిధంగా మూడవ విడత లో ఏప్రిల్ 21 22 23 తేదీల్లో, నిర్వహించబడుతుందని, ఈశిక్షణ ఎనీమరేటర్లకు జనగణన సాధనాల వినియోగంపై సిబ్బందికి అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు.పట్టణంలో ఆస్తిపన్ను బకాయిలను సెలవు రోజుల్లో కూడా చెల్లించే విధంగా తగిన ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ రామ అప్పలనాయుడు తెలిపారు. పాత మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు కౌంటర్ల యందు తమ సిబ్బంది ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి పన్నులు కట్టించుకుంటారని, కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం పన్ను ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించినట్లయితే వారికి 5 రాయితీ కల్పించబడుతుందని అదేవిధంగా పాత బకాయిలు కూడా ఏక మొత్తం ఒకేసారి చెల్లించినట్లయితే వారికి వడ్డీలో 50 రాయితీ ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు.



## రాధాకృష్ణ పై చర్యలు తీసుకోవాలి,పోలీసులకు మాజీ ఎమ్మెల్యే శివకుమార్ ఫిర్యాదు

**తెనాలి టౌన్ ఏప్రిల్9(ప్రభాతవార్త):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ పై చర్యలు తీసుకోవాలని తెనాలి మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో, వైసీపీ శ్రేణులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పార్టీల నాయకులు ప్రతిపక్ష నాయకులను వారి కుటుంబ సభ్యులను ముఖ్యంగా స్త్రీలను అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పరిపాలన పక్కనపెట్టి సాగిస్తున్న ధమనకాండను స్ఫూర్తిగా తీసుకొని, ఆంధ్రజ్యోతి ఎడిటర్ రాధాకృష్ణ,తన పత్రికలో ప్రతిపక్ష నాయకుల భార్యలను కించపరుస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని,తక్షణమే రాధాకృష్ణ క్షమాపణలు చెప్పాలని,తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే, తమ నిరసనలను తీవ్రం చేస్తామని శివకుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణపై తెనాలి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, పోలీసులు తక్షణమే స్పందించి రాధాకృష్ణపై కేసు నమోదు చేసి ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,దేసు శ్రీనివాసరావు, ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, తాడిబోయిన రమేష్,షేక్ గోల్డ్ రహీమా,కొడాలి క్రాంతి,చింక సురేష్ చంద్రయాదవ్, బేతాళ ప్రభాకర్,తాడిబోయిన బుచ్చిరాజు, షేక్ దుబాయ్ బాబు,పెదలంక వెంకటేశ్వర్ రావు, మైల విజయ నాయుడు,శానంపూడి రఘురాం రెడ్డి,కటారి హరీష్, కుర్ర జస్వంత్ యాదవ్,పే ఛ్చింగ్ సుభాని,అక్కిదాసు కిరణ్ కుమార్,గుంటూరు కృష్ణ,గుమ్మడి రవిరాజు, చుండూరు వెంకటేశ్వరరావు, కొల్లా గుర్నాథ్ గుప్త, సమయపురం సురేష్, షేక్ ఫరీద్,కుదరవల్లి శంకర్రావు, నాలాది బుజ్జిబాబు, దర్శి రవితేజ,కొలకలూరి భరత్, అమర్తలూరు సీమోను, పిల్లి ప్రేమ్ రాజ్,పిల్లి అజిత్,కోలా వాసు, కాళిదాసు సత్యం మరియు మహిళా నాయకులు కోర్ర యశోద కపూర్,కొంగర రాగ మంజరి, మన్నవ శాంతిశ్రీ,మార్పు ఇందిరా ప్రియదర్శిని, సిద్దాబత్తుని శాంతి,మాజీ ఏపీపీ మోహన్ రెడ్డి,చుక్క ఆనంద్ ఉదయ్, షేక్ హుస్సేన్,మందపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సైకిల్ పై ఆకస్మికతనిఖీలు నిర్వహించిన తాహశీల్దార్ గోపాలకృష్ణ

**తెనాలి టౌన్ ఏప్రిల్9(ప్రభాతవార్త):** ఇటీవల పంచాయితీ సర్పంచ్ ల పదవీకాలం ముగియటంతో,ప్రత్యేక పాలనాధికారిగా నియమింపబడ్డ తెనాలి మండల తహసీల్దార్ కేవీ. గోపాలకృష్ణ, రూరల్ మండల గ్రామం పెదరావూరు లో ప్రత్యేక అధికారిగా సైకిల్ పై వచ్చి గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ప్రత్యేక అధికారిగా గురువారం ఆకస్మికంగా పెదరావూరు గ్రామంలో పర్యటించి, గ్రామంలోని పారిశుధ్య పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి,సంబంధిత సిబ్బందికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశమై, గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరస్పర సహకారం ఎంతో అవసరమని తెలియజేసి, వారి సహకారం కోరడం జరిగింది. గ్రామంలో గుర్తించిన ప్రధాన సమస్యలను ఆర్థిక మరియు ఆర్థికేతర విభాగాలుగా వర్గీకరించి,వాటిని స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకువెళ్లి, ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పరిష్కారం సాధించేందుకు చర్యలు తీసుకోబడుతుందని తహసీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు.



## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచిత ట్రై సైకిళ్లు పంపిణీ

**తెనాలి మున్సి పాలిటీ ఏప్రిల్9(ప్రభాతవార్త):** రోటరీక్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో బిజిఆర్ మైనింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు జూబ్లీహిల్స్ క్లబ్ వారి సంయుక్త నిర్వహణలో, గురువారం ఏడుగురు వికలాంగులకు ఉచితంగా ట్రై సైకిల్లు పంపిణీ చేశారు.క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ ముఖ్య అతిథిగా పాల్గొని సైకిళ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజ సేవలో రోటరీ క్లబ్ ముందుంటుందని తమ వంతు బాధ్యతగా వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం జరుగుతుందని, సామాజిక సేవలో భాగంగా రోటరీ క్లబ్ ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందని భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, జాయింట్ సెక్రెటరీ గుత్తా వెంకటరత్నం,జోనల్ చైర్మన్ కన్నెగంటి మురళీకృష్ణ, ధూళిపాళ్ల రవీంద్రనాథ్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి సరోజ్ బాబు ప్రసాద్,బత్తుల వెంకటేశ్వరరావు,అర్జున్ రావు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## సాహితీ కృషీవలుడు డాక్టర్ ప్రజ్ఞాచారి

**తెనాలి టౌన్, ఏప్రిల్9,(ప్రభాతవార్త):** కవిత్వం ఈశ్వర వరప్రసాదితం,కవి విశ్వ శ్రేయస్సు కాంక్షితుడు.కలం పట్టిన ప్రతివారు కవికాలేరు.నాన్నృషీ కురుతే కావ్యం అను వేదోక్తికి నిదర్శనం పూర్ణ ప్రజ్ఞాచారి కవిత్వం. కవిత్వం రాయాలంటే ఋషితత్వం ఉండాలి. సమాజంలో ఎదురవుతున్నవివత్కర పరిస్థితులను చూసి శాంతం వహిస్తూనే , ప్రత్యామ్నాయపరిస్థితులను కవిగా అన్వేషించాలి. ఆకోవ కు చెందిన కవులలో ఒకరు డాక్టర్.నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి. తెనాలి మండలం కొలకలూరు గ్రామస్తులైన మధురకవి నూతక్కి అబ్రాహాం, సరోజినీదేవి దంపతులకు పూర్ణ ప్రజ్ఞాచారి మూడో కుమారునిగా జన్మించారు. కవి అయిన తండ్రి వద్ద శిష్యునిగా కవితా లక్షణాలు చందస్సు వ్యాక కరణం నేర్చుకుని కావ్య రచనకు శ్రీకారం పుట్టారు ప్రజ్ఞాచారి. కవి రాసే కవిత్వంలో ప్రత్యేకత ఉంటేనే పాఠకులు ఆదరిస్తారు. కథా వస్తువులోని ప్రత్యేకత కవికి గుర్తింపుతెస్తుంది. డాక్టర్ పూర్ణ ప్రజ్ఞాచారి రచనలలో ఆ ప్రత్యేకత స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజ్ఞాచారి స్పృశించిన కవితా, కథా వస్తువులు ఇతర కవుల రచనలకు భిన్నంగా ఉంటాయి. అమ్మ గూర్చి అందరికీ తెలుసు. ఆమె వ్యక్తిత్వాన్ని అక్షర బద్ధం చేయటం గొప్ప విషయం. అక్షరం విలువ చదువుకున్న వారికి తెలుసు. చదువుకో లేనివారి పరిస్థితిగూర్చి ఆలోచించాలి, అదే ప్రజ్ఞాచారి అక్షర వేదనలోని ప్రత్యేకత. నేటి కాలాన తెలుగు మాట్లాడే వాళ్లే చదువుకోవడానికి తెలుగు వద్దంటున్న సందర్భంలో తెలుగు ఘనత వైభవం గూర్చి వివరించడమే తెలుగు విలాపం కావ్యం ప్రత్యేకత. వైవిధ్యమైన పద్ధతిలో పద్య గద్య కావ్యాలు రాసిన ప్రజ్ఞచారి నాలుగు పరిశోధన కావ్యాలు కూడా రాశారు. నిరంతరం సాహితీ కృషి చేస్తేనే అటువంటి పరిశోధన కావ్యాలు రాయటం సాధ్యమవుతుంది. మూడు దశాబ్దాలుగా తెలుగు భాష సేవ చేస్తూ కవిగా,రచయితగా, చరిత్రకారుడిగా, పరిశోధన వేత్తగా, రచనలు చేస్తున్న ప్రజ్ఞాచారి పలు సాహితీ సంస్థల ద్వారా జాతీయ స్థాయి పురస్కారాలు, ప్రభుత్వ పురస్కారాలు అందుకున్నారు. సామాజిక ప్రయోజనం కోసం రచనలు చేస్తున్న డాక్టర్ నూతక్కిపూర్ణ ప్రజ్ఞాచారి సాహితీ పరిశ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గుర్తించి మరింతగా ప్రోత్సహించాలి.



## విద్యుత్ వినియోగం ఎక్కువుగా ఉంది... ట్రాన్స్‌పార్మర్స్ ఏర్పాటు చేయండి : విద్యుత్ ఎస్ఈ రమేష్

**కొల్లిపర,ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** వేసవికాలం కావటంతో ఉష్ణోగ్రతలు పెరిగాయని విద్యుత్ వినియోగం ఎక్కువుగా ఉంటుందని అవసరమైన చోట విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ ఎస్ఈ సిహెచ్ రమేష్ అన్నారు.గురువారం మండల గ్రామాల్లో ఏడీఈ మల్లిఖార్జునప్రసాద్ ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు 40 బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేసారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మండలంలో 2,902 విద్యుత్ సర్వీసులను పరిశీలించి అదనపులోడ్ విద్యుత్ వినియోగం కింద 114 సర్వీసులు నమోదు చేసి 4 లక్షల 80 వేల రూపాయలు అపరాద రుసుం విధించటం జరుగుతుందన్నారు,ఎండతీవ్రత మరింత పెరిగిందని విద్యుత్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు.సోలార్ ఉపయోగం గురించి ప్రజలకు విద్యుత్ అధికారులు అవగాహన కలిగించాలన్నారు.ఈ తనిఖీలో విద్యుత్‌శాఖ డీఈఏ సత్యన్నారాయణ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యన్నారాయణ,డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్,విద్యుత్ ఏఈ ప్రదీప్‌కుమార్,సబ్‌ఇంజనీర్ జి.సత్యన్నారాయణ,డివిజన్ స్థాయి విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి అంశంపై తెలుసుకోండి... జన గణనపై అవగాహన కలిగించండి

### -ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ లక్ష్మీకుమారి

**కొల్లిపర,ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** శిక్షణలో ప్రతి అంశంపై నిశితంగా తెలుసుకుంటూ ప్రజలకు జన గణనపై అవగాహన కలిగించాలని ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ లక్ష్మీకుమారి అన్నారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జనాభాగణనపై ఎన్యుమరేటర్లు,సూపర్‌వైజర్లకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇన్‌చార్జి తహశీల్దార్ గోపాలకృష్ణ అద్యక్షతన జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో లక్ష్మీకుమారి మాట్లాడుతూ జనాభా లెక్కల నమోదు చాలా ముఖ్యమైన కార్యక్రమం అన్నారు.జనాభా గణన చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ ఓర్పుతో చేయాలన్నారు.ప్రతి ఇల్లు..ప్రతి వ్యక్తి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.జనాభా గణనతో సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.ప్రజలతో స్నేహ పూర్వకగా మెలుగుతూ సమాచార సేకరణలో ఓర్పుతో వ్యవహరించాలన్నారు.కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ రాజేష్,ఎఎస్ఓ మనోహర్‌రెడ్డి,డిప్యూటి ఎంపీడీవో దానయ్య,శిక్షకులు కె.సురేష్‌బాబు,ఈదా రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆదాయం.ఆరోగ్యం...విద్య వివరాలు నమోదు చేయాలి

### -డిప్యూటి ఎంపీడీవో దానయ్య

**కొల్లిపర,ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** కుటుంబ సర్వేలో ఆదాయం.ఆరోగ్యం…విద్య వంటివి వివరాలు నమోదు చేయాలని డిప్యూటి ఎంపీడీవో దానయ్య అన్నారు.గురువారం మండల పరిధిలోని అన్నవరం,బొమ్మువానిపాలెం సచివాలయాన్ని ఆయన తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ కుటుంబానికి సంభదించిన సమగ్ర వివరాలు ద్వారా ప్రతి ఇంటికి బెన్‌ఫిట్ కార్డు ఇవ్వటం జరుగుందన్నారు.నిర్ణీత వ్యవధిలో కుటుంబ డేటా సేకరణ సర్వేను పూర్తి చేయాలన్నారు.ఈ సర్వే పూర్తయితే అర్హులైన వారందరికీ ప్రభుత్వ సం క్షేమ పథకాలు అందించటానికి అవకాశం ఉందన్నారు.



## తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది : వైద్యాధికారి కావ్య

కొల్లిపర,ఏప్రిల్ 9 ప్రభాతవార్త: తల్లి ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని వైద్యాధికారి కావ్య అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.అంగన్‌వాడీ కార్యకర్త గడ్డం నిర్మలాజ్యోతి అద్యతన జరిగిన కార్యక్రమంలో కావ్య మాట్లాడుతూ గర్భిణీలు ప్రతి నెలా వైద్యపరీక్షలు చేయించుకుంటూ..ఆరోగ్య సూత్రాలను తప్పనిసపరిగా పాటించాలన్నారు. గర్భిణీలు పోషక విలువలు గలిగిన ఆహారం తీసుకోవాలన్నారు.అదేవిధంగా మండల గ్రామాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించి బాలింతలకు,కిశోరి బాలికలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కలిగించారు.ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శాంతిశ్రీ,అంగన్‌వాడీ కార్యకకర్తలు మున్నంగి సీతమ్మ,జె.కిన్నెర, ఎం.వసంతకుమారి,చందు,బాలచంద్రిక,అద్దంకి శివనాగభార్గవి తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా నాయకుడు రత్నరాజు పరామర్శించిన అంబటి

**చేబ్రోలు(పొన్నూరు), ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి రత్నరాజు మాతృమూర్తి దాసరి దీనమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె దశ దిన కర్మ కార్యక్రమంలో గురువారం సమన్వయకర్తల అంబటి మురళీకృష్ణ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దీనమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. అంబటి వెంట నాయకులు, కార్యకర్తలున్నారు.



## ఆస్తి పన్నుపై 5శాతంరాయితీ

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్నులను ఈ నెల 30వ తేదీలోపు ఒకేసారి ఏకమొత్తంగా చెలి ంచినవారికి ఆస్థి పన్నులో ఐదు శాతం రాయితీ కల్పించిందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న పాత బకాయి మొత్తం ఏక మొత్తంగా చెలి ంచేవారికి వడ్డీపై 50శాతం రాయితీ అవకాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటి పన్ను, ఖాళీస్థలం పన్ను, నీటి పన్నులను మీ దగ్గరొల్నఇ సచివాలయాలకు వెళ్ళి ప్రత్యేక కౌంటర్ ద్వారా చెల్లించి రశీదులు పొందాలని కమిషనర్ తెలిపారు. పన్ను చెల్లింపుదారులు సకాలంలో పన్నులను చెల్లించి, పట్టణాభివృద్ధికి తోడ్పాటునందించాలని రమేష్‌బాబు కోరారు.

## జనాభా గణన పక్కాగా నిర్వహించాలి

**పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** జనాభా గణనను పక్కాగా నిర్వహించేవిధంగా ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. స్థానిక వివిఎస్ఆర్ కళాశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ మాట్లాడుతూ పది సంవత్సరాలకు ఒకసారి జనాభా గణను చేపట్టడం జరిగిందన్నారు. గతంలో 2011లో జనాభా గణను చేశారన్నారు. 2021లో జనాభా గణనన చేయాల్సి ఉండగా కోవిడ్ కారణంగా అప్పట్లో జనాభా గణన చేపట్టలేదన్నారు. ప్రస్తుతం జనాభా గణన చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా మే ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు మొదటి విడత జనాభా గణన చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు పూర్తిస్థాయిలో శిక్షణ పొంది జనాభా గణను నూరుశాతం విజయవంతం అయ్యేవిధంగా చూడాలన్నారు. జనాభా గణన వల్ల ప్రజలకు సమర్థవంతమైన విధానాలను రూపొందించడానికి, వనరులను నిర్వహించడానికి, సామాజిక ఆర్థిక పురోగతిని పర్యవేక్షించడానికి ఉపయోగపడు తుందన్నారు. జనాభా నిష్పత్తిని బట్టి నిధుల కేటాయింపు కూడా ఉంటుందన్నారు. ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు కూడా జనాభా గణను ఎంతగానో దోహదపడుతుందన్నారు. సహాయ గణాంకాధికారి(ఏఎస్ఓ) నల్లాని ప్రసాద్ మాట్లాడుతూ పొన్నూరు రూరల్ మండలం మొత్తాన్ని 108బ్లాకులుగా చేయడం జరిగిందన్నారు. ఒక్కో బ్లాక్‌కు ఒక్కో ఎన్యుమరేటర్‌ని నియమించి జనాభా గణన పక్కాగా నిర్వహించేవిధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఒక్కో ఎన్యుమరేటర్ 200గృహాలు కానీ, 800మంది జనాభాకు సంబంధించిన వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. దేశంలో తొలిసారిగా డిజిటల్ పద్దతిలో జనాభా గణన చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ జనాభా గణను సంబంధించి వంద మంది ఎన్యుమరేటర్లు, 18మంది సూపర్‌వైజర్లను నియమించడం జరిగిందన్నారు. ఎన్యుమరేటర్లుగా సచివాలయ సిబ్బంది, సూపర్‌వైజర్లుగా మండలస్థాయి అధికారులను నియమించామన్నారు. నియమించిన సిబ్బందికి మూడు విడతలుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. గృహాలకు సంబంధించిన యజమానులు సెల్ఫ్ ఎన్యుమరేషన్ కూడా చేసుకోవచ్చన్నారు. అయితే ఎన్యుమరేటర్ మీ ఇంటికి వచ్చినప్పుడు మీరు ఎన్యుమరేషన్ చేసిన ఐడిని చెప్పాల్సి ఉంటుందన్నారు. శిక్షణా కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ నారాయణరావు, గృహనిర్మాణ శాఖ ఎఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఫీల్డ్ ట్రైనర్లు జి.భువనచంద్ర, పి.వి.శ్రీనివాసరావులు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.



## మహనీయుల జయంతి ఉత్సవాలను వాడవాడలా నిర్వహించాలి : ప్రజా సంఘాల నాయకులు

**పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి ఈ నెల 11వ తేదీ నుంచి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వరకు ఆ మహనీయుల జయంతోత్సవాలను వాడవాడలానిర్వహించాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక మానవ హక్కుల వేదిక కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కుల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ మాట్లాడుతూ నాకు మాతృదేశం లేదు. ఇక్కడి మతం మమ్మల్ని కుక్కలు, పిల్లుల కంటే హీనంగా చూస్తుంటే, ఇక్కడ కనీసం త్రాగడానికి నీళ్ళు కూడా దొరక్కుండా ఉంటే ఈ దేశం నా మాతృభూమి అని ఎలా చెప్పను. ఆత్మ గౌరవం కలిగిన ఏ అంటరానివాడూ ఈ దేశం నాదని గర్వపడడు. ఈ దేశం మామీద సాగించిన అన్యాయాలు, బాధలకు అంతులేదు. ఈ దేశం పట్ల వ్యతిరేక వ్యక్త పరిస్తే దానికి బాధ్యత ఈ దేశానిదే అని హిందూ మత ప్రతినిధి అయిన గాంధీతో దళిత జాతుల వైతాళికుడైన అంబేద్కర్ ఆవేదనగా, ఆవేశంతో అన్న మాటలు గుర్తు చేసుకొంటే ఆనాటి కంటే ఘోరమైన పరిస్థితులే నేడున్నాయన్నారు. ఆమహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి వారి మార్గాన్ని మననం చేసుకోవాలన్నారు. అనంతరం అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ తుమాటి రాజారావు, మానవ హక్కుల వేదిక రాష్ట్రనాయకుడు జిఎస్ రాయెల్, కుల నిర్మూనా పోరాట సమితి సభ్యుడు తోడేటి శ్రీనివాస్, గుడిసెవాసుల సంఘం నాయకుడు బలగాని వెంకటేశ్వర్లు, కె.విజయకుమార్, బాలస్వామి తదితరులున్నారు.



## ఆరోగ్యవంతమైన సమాజస్థాపనే ధ్యేయం : డాక్టర్ షేక్ షారోన్

**పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** చిన్నారులు, గర్భిణీలు, బాలింతలలో పోషకాహార లోపాన్ని తగ్గించడే పోషణ్ పక్వాడా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ షేక్ షారోన్ అన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. పోషకాహార లోపాన్ని గుర్తించి, అందుకు సంబంధించిన మార్గాలను అన్వేషించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని స్థాపించడమే ధ్యేయంగా ప్రభుత ్వం ముందుకు సాగుతుందన్నారు.ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించడం, చిరుధాన్యాల వాడకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకొందన్నారు. మొదటి ఆరేళ్ళలో మెదడు వికాసాన్ని గరిష్టం చేయడం, పుట్టినప్పటి నుండి మొదటి వెయ్యి రోజుల వరకు శిశువుల పోషణ, ఎదుగుల, తల్లుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యు.పద్మజ మాట్లాడుతూ అంగన్‌వాడీ ద్వారా చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీస్త్రీలకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ ్బంది, గర్భిణీస్త్రీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సూపరింటెండెంట్‌గా షేక్ కరీముల్లా

**పొన్నూరు, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా షేక్ కరీముల్లా గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఆరేటి మాధవి రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్‌గా నియామకమయ్యారు. తెనాలి సీఎస్‌డీటీగా పనిచేస్తున్న షేక్ కరీముల్లా డిప్యూటేషన్‌పై తహశీల్దార్ కార్యాలయ పర్యవేక్షకులుగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చే వారి సమస్యలను తెలుసుకొని తన శక్తిమేర పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అర్జీదారులు నేరుగా తనను కలిసి సమస్యలను విన్నవించుకోవచ్చన్నారు. కరీముల్లా డిప్యూటీ తహశీల్దార్‌గా గతంలో పిట్టలవానిపాలెం, పెదనందిపాడు, తెనాలి మండలాల్లో పనిచేశారు.



## 87 క్వింటాళ్ల అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** పేదల బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలుచేసి మండలంలోని ఓ మేజర్ పంచాయితీ గ్రామంలోని రైస్ మిల్లులో రీసైక్లింగ్ చేస్తున్న సమాచారంతో సంబంధిత అధికారులు దాడులు చేసి అక్రమ పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ శివశంకర్ తెలిపిన వివరాలు మేరకు.. మండలంలోని మేజర్ పంచాయతీ గ్రామం అనంతవరపాడ ులోని శ్రీవల్లి రైస్ మిల్లులో పిడిఎఫ్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే సమాచారంతో విజిలెన్స్ శాఖ సివిల్ సప్లై శాఖలు సంయుక్తంగా దాడులు చేసి పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో రైస్ మిల్లులో నిల్వ ఉంచిన 175 బస్తాలు అనగా 87.50 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అధికారులు రైస్ మిల్లులో నిల్వ ఉన్న బస్తాల్లోని బియ్యాన్ని పరిశీలించగా అవి పిడిఎస్ బియ్యమేనని నిర్ధారించినట్లు చెప్పారు. రైస్ మిల్లును సీజ్ చేసి అక్కడ ఉన్న హరీష్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో విజిలెన్స్ సీఐ శివాజీ, ఎస్సై అమీర్, విజిలెన్స్ డిటీ లక్ష్మి, పత్తిపాడు, గుంటూరు వెస్ట్ సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారులు శివశంకర్, భవాని తదితరులు పాల్గొన్నారు.



## నేటి బాలలే రేపటి పౌరులు

**తాడేపల్లి,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బ్రహ్మానందపురంలో ఉన్న డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ సమావేశం గురువారం జరిగింగి.గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాలల పార్లమెంట్ గ్రూప్ సమావేశంలో ముఖ్యమైన మూడు సమస్యలను పిల్లలు గుర్తించి సచివాలయ సిబ్బంది టి.లావణ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి.నారాయణరావు,ఆర్ రాజేశ్వరీ హెల్త్ సెక్రటరీలకు వినతిపత్రం అందజేశారు.విషయాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని సచివాలయ సిబ్బంది శానిటరీ సెక్రటరీ రవికుమార్ హామీ ఇచ్చారు.కార్యక్రమంవలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు,మహిళా పోలీస్ టి.లావణ్య,ఎపిజె అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అబ్బినేని గుంట పాలెం లో పోషణ పక్వాడ ప్రదర్శన

**పెదనందిపాడు ఏప్రిల్ 9 (ప్రభాతవార్త)** నేటి నుండి ఈనెల నుండి 23 వరకు జరిగే పోషణపక్వాడ కార్యక్రమం లో భాగంగా, గురువారం పెదనందిపాడు మండలం లోని, అబ్బినేని గుంటపాలెం పాలెం ఎస్సీ అంగన్వాడీ కేంద్రం లో, తల్లి మరియు శిశు పోషణ, గురించి తెలియచేసే కార్యక్రమం లో ఐసిడి ఎస్ సూపర్వైజర్ ఎండి జరిన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మరియు బాలింత లు మరియు పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా స్థానికంగా లభ్యమయ్యే పోషకాహార వంటకాలు ప్రదర్శించటం, పోషణ ప్రాముఖ్యత పై తాతలు అమ్మమ్మలు నానమ్మలు అవ్వలు కథలు చెప్పడం ద్వారా నవ మాజస్థాయిలో వరన్పరం అనుభవాలను పంచుకోవటం



,ఇంకా జంక్ ఫుడ్, మరియు ప్యాక్ చేసిన ఆహార పదార్థాలు వలన జరిగే నష్టాలు, గురించి అవగాహన కల్పించడం. గర్భిణీ స్త్రీలు చేయించుకునే (ఏ ఎన్ సి) పరీక్షల ప్రాముఖ్యత, పుట్టిన వెంటనే తల్లి పాలు ప్రారంభించటం, సరైన వయస్సులో అనుబంధ ఆహారం ప్రారంభించటం, గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎండి జరీనా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు , చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.

# ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం(ఎ.యెన్.యూ) డిగ్రీ మొదటి సెమిస్టర్ లో 90 మార్కులు సాధించిన వి రమ్యశ్రీ.

**పెదనందిపాడు ఏప్రిల్ 9 (ప్రభాతవార్త)** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గురువారం విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో స్థానిక పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు 72 శాతం ఉత్తీర్ణత సాధించినారు. వరగాని గ్రామానికి చెందిన వి. రమ్య శ్రీ 90 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానంలో నిలవగా, పర్చూరుకు చెందిన సి.హెచ్ లక్ష్మి ్మ ప్రణతి 88 మార్కులతో ద్వితీయ స్థానంలో, కాట్రపాడు గ్రామానికి చెందిన రుద్రపాటి రాహుల్ 86 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి. వీర



రాఘవయ్య, వైస్ ప్రిన్సిపాల్ కే ప్రతాప్ కుమార్ .పెదనందిపాడు ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు. విశ్రాంతి విజిలెన్స్ ఎస్పి. కాళహస్తి సత్యనారాయణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ లావు రత్తయ్య, ట్రెజరర్ లావు ఆదిశేషయ్య, జాయింట్ సెక్రెటరీ నర్రా బాలకృష్ణ , వైస్ ప్రెసిడెంట్ మండడి చలపతిరావు , పాలకవర్గ సభ్యులు నర్రా వీరయ్య మరియు కమిటీ మెంబర్స్, అధ్యాపకులు వారికి శుభాభినందనలు తెలియజేసినారు.

# ఆర్కే పై నిప్పులు రేపిన బలసాని

## ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.

వట్టిచెరుకూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: నైతిక విలువలు వదిలేసి సభ్య సమాజం తలదించుకునేలా మహిళలను, వైసీపీ కార్యకర్తలను కించపరిచేలా రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ ఆగ్రహం



వ్యక్తంచేశారురాధాకృష్ణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బలసాని వైసిపి పార్టీ నేతలతో కలిసి ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బలసాని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ఏబీఎన్, ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణపై నిప్పులు చెరిగారు. వీకెండ్ కామెంట్ బై ఆర్కే కార్యక్రమంలో మహిళలను, వైసీపీ కార్యకర్తలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నైతిక విలువలు వదిలేసి, సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించిన ఆర్కేతో పాటు ఏబీఎన్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పచ్చ పార్టీకి వంత పాడుతూ జర్నలిజం ముసుగులో నీచమైన రాజకీయాలు చేస్తున్నారంటూ ఏబీఎన్ ఆర్కేపై విరుచుకు పడ్డారు. ఈ నెల 4వ తేదీన ప్రసారమైన వీకెండ్ కామెంట్ బై ఆర్కే ప్రోగ్రామ్‌లో మహిళలను కించపరిచేలా, అత్యంత అసహ్యకరమైన వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి చెబితే సొంత భార్యలను కూడా చెల్లెళ్లుగా భావించే వెన్నెముక లేని బ్యాచ్ అంటూ ఆర్కే చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో దుమారం రేపుతున్నాయన్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం ఒక పార్టీని విమర్శించడం మాత్రమే కాదని, మహిళా లోకాన్ని, కట్టుకున్న భార్యలను అవమానించడమేనని మండిపడ్డారు. రాధాకృష్ణకు అసలు సంస్కారం ఉందా? నీకు తల్లి, చెల్లి, భార్య లేరా? రాజకీయ విమర్శలు చేయాలంటే నీతిగా చేయాలి. అంతేకానీ వైసీపీ కార్యకర్తల భార్యల గురించి అంత నీచంగా మాట్లాడతారా? జర్నలిజం పేరుతో నువ్వు చేస్తున్నది అరాచకమని ఫైర్ అయ్యారు. వెంటనే ఆర్కేపై, ఆ ఛానల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మరోసారి నోరు జారితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి ఖబడ్దార్ అని హెచ్చరించారు. వీకెండ్ కామెంట్ బై ఆర్కే ప్రోగ్రామ్‌లో పాల్గొన్న యాంకర్, ఎడిటర్ మరియు మేనేజ్‌మెంట్ అందరినీ బాధ్యులను చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. మహిళలను కేవలం వస్తువులుగా చిత్రీకరిస్తూ, లింగ సమానత్వాన్ని దెబ్బతీసేలా ఆర్కే ప్రసంగాలు ఉన్నాయని ఆరోపించారు. బాధ్యతాయుత మైన, ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన జర్నలిజంలో కొనసాగుతూ, ఇలాంటి నీచపు మాటలకు పాల్పడుతున్న ఏబీఎన్ వైఖరిపై రాష్ట్రవ్యాప్త నిరసనలకు సిద్ధమవుతున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు, పెదనందిపాడు మండల వైసీపీ కన్వీనర్లు చల్లా హనుమంతు యాదవ్, కాసిం పీరా, రాష్ట్ర మాజీ ఆర్ అండ్ బి డైరెక్టర్ పిల్లి మేరీ, నియోజకవర్గ వాలంటీర్స్ విభాగం అధ్యక్షులు వంగ సీతారామరెడ్డి, ట్రేడ్ యూనియన్ మహిళ జాయింట్ సెక్రెటరీ బోరుగడ్డ రజిని, బూత్ కమిటీ అధ్యక్షులు రేటూరు సుధాకర్, నియోజకవర్గ మహిళా విభాగం జాయింట్ సెక్రెటరీ పాటిబండ్ల కవిత, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దారం అశోక్ యాదవ్, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షులు బాపతు రమణమ్మ రాష్ట్ర సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటప్ప రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు గోవిందరెడ్డి బాపతు, ప్రత్తిపాడు మాజీ సర్పంచ్ అనిల్ కుమార్రెడ్డి, సత్యనారాయణ రెడ్డి రూరల్ మండలం, తదితర వైసిపి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విద్యతోనే ఉత్తమ నాయకత్వ లక్షణాలు

## కిట్స్ అక్షర చైర్మన్ కోయి సుబ్బారావు.

వట్టిచెరుకూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: విద్యతోనే ఉత్తమ నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవడతాయని కిట్స్ అక్షర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు పేర్కొన్నారు. ప్రత్తిపాడు మండలంలోని యనమదల గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ అక్షర ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బీటెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు



వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వీడ్కోలు సభలో కళాశాల చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ..ఈ రోజు మీరు విద్యా ప్రయాణంలో ఒక మైలురాయిని చేరుకుంటున్నారని వివరించారు. మన కళాశాలలో గడిపిన సంవత్సరాలు మీ జీవితంలో చిరస్మరణీయమైన జ్ఞాపకాలుగా నిలిచిపోతాయన్నారు. మీరు కేవలం విద్యనే కాకుండా, విలువలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను తమ కళాశాలలో నేర్చుకున్నారని తెలియజేశారు. మీరు ఎక్కడ ఉన్నా జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, కళాశాలను ఎన్నటికీ మర్చిపోకూడదని హితవు పలికారు. కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అంటే జాతీయస్థాయిలో క్రమశిక్షణకు మంచి పేరు ఉందని తెలిపారు. అలాంటి కళాశాలలో మీరు విద్యను అభ్యసించి, కోర్సు పూర్తి చేసి బయటకు వెళ్లి, మంచి ఉపాధిని సాధించి ఉన్నత స్థితిలో ఉండాలని కోరుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే మా కళాశాలలో విద్యను పూర్తిచేసి, దేశవిదేశాల్లో ఎందరో విద్యార్థులు మంచి ఉపాధి పొందుతూ స్థిరపడ్డారని గుర్తు చేశారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు. సెక్రటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ ప్రపంచం మీకోసం ఎన్నో అవకాశాలతో ఎదురుచూస్తోందని మీరు ఎక్కడికి వెళ్లినా మన కళాశాల ప్రతిష్టను పెంచుతూ, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షి ంచారు. కళాశాల డైరెక్టర్ గోగినేని సాంబశివరావు (జిఎస్ ఆర్) మాట్లాడుతూ..మీ విద్యా జీవితంలో పొందిన జ్ఞానం, నైపుణ్యాలు మరియు విలువలు మీ భవిష్యత్ విజయాలకు బలమైన పునాది అవుతాయని పేర్కొన్నారు. కృషి, పట్టుదల, సానుకూల దృక్పథం మీకు విజయపథంలో ముందుకు నడిపిస్తాయని తెలిపారు. ప్రిన్సిపాల్ డా.కె.రామకోటయ్య కొత్త అవకాశాలను స్వీకరించి, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని, మీ భవిష్యత్తు వెలుగులతో నిండా లని, మీరందరూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు. తుది సంవత్సరం విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ కళాశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. జూనియర్ విద్యార్థులు సీనియర్లకు గుర్తుగా స్మారక చిహ్నాలు అందజేశారు. గడిపిన మధుర జ్ఞాపకాలతో బీటెక్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పలికారు. కార్యక్రమానికి వివిధ శాఖల హెచ్వోడీలు, అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తక్కువ మోతాదులో ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలి

**వట్టిచెరుకూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** గర్భిణీలు తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు ఆహారం తీసుకోవాలని ప్రత్తిపాడు ప్రాజెక్టు సిడిపిఓ జి.విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని కాట్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 8వ పోషణ పక్షోత్సవాల కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పాల్గొని మాట్లాడుతూ..గర్భిణీ, బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం , సంరక్షణ, గర్భిణీ పరీక్షల ప్రాముఖ్యత, గర్భధారణ సమయంలో బరువు పెరుగుదల , విశ్రాంతి, ఐరన్ మరియు కాల్షియం సంప్లిమెంట్స్ యొక్క ఆవశ్యకత గురించి తెలియజేశారు. బిడ్డ యొక్క మొదటి బంగారు 1000 రోజుల గురించి క్షుణ్ణంగా వివరించారు . ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ మెటర్నటీ ఆసుపత్రులలో కూడా పోషణ్ పక్వాడ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని



తెలియజేశారు. ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకొని మాతృ శిశు ఆరోగ్య సేవలను సమగ్రంగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు సంవత్సరాల లోపు పిల్లల మెదడు అభివృద్ధి దృష్ట్యా మొబైల్, టీవీ వంటి స్క్రీన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. అలాగే ఫాస్ట్ ఫుడ్, రెడీ టు కుక్, రెడీ టు ఈట్ ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించి ఇంటి వంట సహజ ఆహారాన్ని ప్రోత్సహించాలని సూచించారు. చిప్స్, కుర్కురే వంటి జింక్ ఫుడ్స్ కు బదులుగా శనగలు, పప్పులు, పల్లీలు, పాప్ కార్న్, పండ్లు వంటి ఆరోగ్యకరమైన స్నాక్స్ ను వినియోగించాలని తెలియజేశారు. కుటుంబంలో పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆరోగ్యకరమైన స్నాక్స్ తయారీ, శిశు ఉపహార తయారీ పోటీలు నిర్వహించాలని, అదేవిధంగా తక్కువ ఖర్చుతో స్థానికంగా లభించే పదార్థాలతో తండ్రుల కోసం బొమ్మల తయారీ పోటీలు నిర్వహించాలని సూచించారు. పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం బొమ్మలు, కథల పుస్తకాల దాన కార్యక్రమాలను ప్రోత్సహించాలని, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈనెల తొమ్మిది నుండి 23వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 8వ పోషణ పక్షోత్సవాలు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం కాట్రపాడు, వట్టిచెరుకూరు , ముట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.

వట్టిచెరుకూరు పీహెచ్సీ వైద్యాధికారి యస్.సరిత మాట్లాడుతూ..గర్భిణీ అని తెలిసిన వెంటనే ఆరోగ్య కేంద్రం మరియు అంగన్వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేయించుకోవా లన్నారు. గర్భిణీ సమయంలో 8 నుండి 10 కేజీల బరువు పెరగాలని, పగలు 2 గంటలు, రాత్రి 8 గంటల నిద్ర ఉండాలని సూచించారు. ముట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్

**మానస ప్రియదర్శిని మాట్లాడుతూ..** శిశువు పుట్టిన వెంటనే అనగా గంట లోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డకు 6 నెలలు నిండే వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, 6 నెలలు నిండిన తరువాత అనుబంధ ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తెలియజేశారు. పిల్లలకు ఇంట్లో వేడిగా తయారుచేసే ఆహారం మాత్రమే ఇవ్వాలని సూచించారు. జంక్ ఫుడ్, ప్యాకేజ్ ఫుడ్ తినిపించకూడదని వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఓ సిహెచ్.విజయ నిర్మల, డాక్టర్ జి.వెంకటేశ్వరరావు, సిహెచ్ఓ విజయ సుశీల, పుల్లడిగుంట, వట్టిచెరుకూరు సెక్టార్ ఐసిడియస్ సూపర్ వైజర్లు పి.మాధవి, కె.చిన్నమ్మాయి, హెల్త్ సూపర్ వైజర్లు జయకుమార్, ప్రియా, వెంకటేశ్వరరావు, ఎన్ఎమ్ లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆషాలు పాల్గొన్నారు.

# వైద్యుని సలహాలేని మందుల వాడకంతో అవయవ నష్టం : డాక్టర్ ప్రవీణ్‌కుమార్

**తాడేపల్లి,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్యుల సూచన లేకుండా అతిగా మందుల వాడకం సురక్షిత కాదని దీనివల్ల శరీరంలోని అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని కెఎల్ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ వి.ప్రవీణ్‌కుమార్ ప్రజలకు సూచించారు.గురువారం చినకాకాని గ్రామంలో కెఎల్‌యు బయోటెక్నాలజీ ఎన్ఎస్ఎస్ విభాగం



ఆధ్వర్యంలో అధ్యాపకురాలు డాక్టర్ ఎం.హేమలత,వాలంటీర్లు బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ వెళ్ళి అనారోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ కోసం వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకుంటున్నారా,మందులు ఏ విధంగా వాడుతున్నారో ప్రజలకు అవగాహన కల్పించినట్లు బయోటెక్నాలజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వకర్తగా వ్యవహరించగా వాలంటీర్లను యూనివర్సిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ వి.సుధారాణి తదితరులు అభినందించారు.

# ఏబీఎన్ రాధాకృష్ణపై మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో వైసీపీ ఫిర్యాదు

**మంగళగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మహిళల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ఛానల్ అధినేత వేమూరి రాధాకృష్ణపై మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు.

మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి స్వయంగా మంగళగిరి టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన దొంతిరెడ్డి వేమారెడ్డి రాధాకృష్ణ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను ఉద్దేశించి రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, అభ్యంతరకరమైనవి. ఇటువంటి వ్యాఖ్యలు చేసినందుకు ఆయన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళల ఆత్మగౌరవానికి అండగా ఉంటుంది,“ అని స్పష్టం చేశారు.ఈ



కార్యక్రమంలో దొంతిరెడ్డి వేమారెడ్డి తో పాటు పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు బుర్రముక్క వేణుగోపాల స్వామి రెడ్డి , నాలి వెంకటకృష్ణ, అమర నాగయ్య, ఎం. సుధా రాణి, చిలువూరు ఫిలోమిన, సంకె సునీత, అగస్టిన్, బి. శాలిని, గౌస్, మదాల గోపి, ఈ నిరసనలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# గంగా భగీరథ సగర సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

## -వాహనదారులు, పాదచారులకు మజ్జిగ - మంచినీటి పంపిణీ

**మంగళగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** మంగళగిరి నగరంలోని వెంకటేశ్వర థియేటర్ ఎదురుగా శ్రీ గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ రోడ్డు వెంబడి గల ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు, పాదచారులకు మజ్జిగ, చల్లటి మంచినీళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరస్వామి, మాట్లాడుతూ పందేటి సాంబశివరావు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు.సమాజ సేవ పట్ల అంకితభావంతో ముందుండే సాంబశివరావు, ముఖ్యంగా అవసరంలో ఉన్నవారికి తోడ్పాటు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.వేసవికాలంలో తీవ్ర ఉష్ణోగ్రతల మధ్య పాదచారులు, వాహనదారులు ఎదుర్కొనే దాహార్తిని తీర్చేందుకు ఆయన ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని చెప్పారు..మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా ప్రతి నెల అమావాస్య రోజున స్థానిక శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నియమితంగా నిర్వహిస్తూ భక్తులకు ఆహారం అందిస్తున్నారని తెలిపారు. సంఘ అధ్యక్షులు పందేటి సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ స్ఫూర్తితో గంగా భగీరథ సగర సంఘం ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలతో చేస్తున్నామని



అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, డైరెక్టర్ తాడిశెట్టి వీరస్వామి లను సగర సంఘ చైర్మన్, శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు వారిని శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కలవకొల్లు తిరుపతి వెంకయ్య, గండికోట అచ్చయ్య, దుంపల సోములు, నంగనం ప్రసాద్, గండికోట వీర రాఘవులు, కలవకొలు గోపి, కర్నాటి సత్యనారాయణ, కటారి విష్ణు, పందేటి శ్రీనివాసరావు, కగ్గా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాప్టో ధర్నా విజయవంతం

**గుంటూరు విద్య ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ఫ్యాప్టో మలిదశ పోరాటంలో భాగంగా దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉపాధ్యాయుల సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో గురువారం స్థానిక మహవీర్ జూనియర్ కాలేజీ నల్లచెరువు నందు జరుగుతున్న పదోతరగతి మూల్యాంకన కేంద్రం వద్ద ఫ్యాప్టో నిరసన ధర్నా కార్యక్రమం విజయవంతమైనట్లు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ కె. నరసింహారావు తెలియజేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి 12వ పిఆర్సి కమిషన్ నియామకం చేసి 30 శాతం మధ్యంతర భృతి ని ప్రకటించాలని పెండింగ్ 4డి ఎ లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు సిహెచ్ జోసఫ్ సుధీర్ బాబు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. ఏపీటీఎఫ్ 257 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. బసవలింగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధినేతర పనులు రద్దు చేయాలని,ఉపాధ్యాయుల అంతర మున్సిపాలిటీల బదిలీలు చేపటలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమం





సందర్భంగా స్పాట్ వాల్యుయేషన్ ఉపాధ్యాయులందరూ సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు తమ నిరసన గలాన్ని వినిపించి, న్యాయ పోరాటాన్ని విజయవంతం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో చైర్మన్ కె. నరసింహారావు, ఏపీటీఎఫ్ 257 రాష్ట్ర కార్యదర్శి కె. బసవలింగారావు, ఎస్టియు రాష్ట్ర మాజీ అధ్యక్షులు సి.హెచ్. జోసఫ్ సుధీర్ బాబు, జిల్లా ఫ్యాప్టో కో చైర్మన్ ఫైజుల్లా, జిల్లాఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ యు. రాజశేఖర్, మహమ్మద్ ఖలీద్, ఫ్యాప్టో జిల్లా కార్యవర్గ సభ్యులు , షేక్ బాజీ, దాసు, ఫ్యాప్టో జిల్లా నాయకులు మేకల సుబ్బారావు, యం. వి. ప్రసాద్ జె. విజయానంద్, బి.ప్రసాద్.వై మనోజ్ కుమార్, బి గోపికృష్ణ మరియు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉమ్మడి మూడు దేవాలయాల పాలకమండలి చైర్మన్‌కు సత్కారం

**గుంటూరు విద్య ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నున్న ఉమ్మడి మూడు దేవాలయాల (శ్రీ జగన్నాధస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి,శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానముల)పాలక మండలి చైర్మన్ గా నియమితులైన మల్లెం పూడి శ్రీనివాసరావుకు సత్కారం జరిగింది. ఆయన తన పదవీ బాధ్యతలు ఈ నెల 12 వ తేదీన ఆదివారం ఉదయం:11:28 నిముషములకు స్వీకరించుచున్న నేపథ్యంలో టిడిపి సీనియర్ నాయకులు రాజా మాష్టారు మిత్రులు మల్లెంపూడి శ్రీనివాసరావు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దాసరి రాజా



మాష్టారు ని మర్యాదపూర్వకముగా కలసి,తన ప్రమాణస్వీకారానికిఆహ్వానించడానికి వచ్చిన సందర్భముగా,శ్రీవికాస్ విద్యా సంస్థల ఆవరణలో, దేవాలయ చైర్మన్ గా నియమితులైన మల్లెంపూడిని, దాసరి రాజా మాష్టారు,శ్రీదేవి రాజా మాష్టార్లు సతీసమేతముగా సత్కరించారు. ,మల్లెంపూడి శ్రీనివాసు కు చైర్మన్గా అవకాశం కల్పించిన గుంటూరు తూర్పు శాసన సభ్యులు నసీర్ అహమ్మదు కి కూడా ఈ సందర్భంగా రాజా మాష్టారు అభినందనలు తెలిపారు..

# యూనిఫై యాప్స్ ప్రాంగణ ఎంపికలో ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల

## 11 మంది విద్యార్థులకు 6 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు

**గుంటూరు విద్య ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ఇటీవల తమ కళాశాలలో ప్రముఖ ఐటి సంస్థ యూనిఫై యాప్స్ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 11 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ.6



లక్షల ప్యాకేజీతో నియామకం కల్పించడంతో పాటు, ఇంటర్న్‌షిప్ కాలంలో నెలకు రూ.18,000 స్టైపెండ్ అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను గురువారం నాడు కళాశాల సిబ్బంది అభినందించారు. 2025 2026 విద్యా సంవత్సరంలో అనేక జాతీయ, అంతర్జాతీయ స్థాయి పలు సంస్థలు కళాశాలలో క్యాంపస్ నియామకాలు నిర్వహించేందుకు ముందుకు రావడం సంతోషకరమని, ఇది కంపినీల అవసరాలకు అనుగుణంగా కళాశాల అందిస్తున్న నాణ్యమైన సాంకేతిక విద్య, ప్రాక్టికల్ నైపుణ్యాల శిక్షణకు నిదర్శనమని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, యూనిఫై యాప్స్ ప్రాంగణ నియామకాల్లో ఏ.ఐ ఎమ్.ఎల్ విభాగం నుండి ఇద్దరు, సి.ఎస్.ఈ విభాగం నుండి ముగ్గురు, డేటా సైన్స్ విభాగం నుండి నలుగురు, ఐటి విభాగం నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికై ఉద్యోగాలను సాధించారని, మరి కొన్ని కంపినీల నుండి భారీ సంఖ్యలో అధిక ప్యాకేజీలతో కూడిన నియామక పత్రాలు అందనున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారులు శ్రీ సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్‌లు విద్యార్థులను అభినందించారు.

# నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపుకు వర్సిటీ విద్యార్థులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్9, ప్రభాతవార్త:** ఏఎన్‌యు పరిధిలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌కు ఎంపికయ్యారని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య వి.దివ్యతేజోమూర్తి తెలిపారు. కర్ణాటకలోని మంగుళూరులో ఉన్న ఎన్ఐటిటిఇ డీమ్డ్ యూనివర్సిటీలో ఈ క్యాంపు ఈనెల 13 నుంచి 19వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన వాలంటీర్లను వీసి ఆచార్య కె.గంగాధరరావు అభినందించారు. ఈ సందర్భంలో వాలంటీర్లు షేక్ నజీర్‌భాషా,





ఈ.ధనుష్య, ఆర్.పూజిత, వి.షణ్ముఖ సాయి, ఎం.ఝాన్సీప్రియ, కె.నాగమల్లేశ్వరి, రావూరి చరణ్ సాయి మణికంఠ, కె.మనోజ్‌కుమార్, ఏ.శ్రీవిద్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కె. సుజన, ఎన్ఎస్ఎస్ విభాగం సూపరింటెండెంట్ కె. కోటేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**గుంటూరు విద్య ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** . గుంటూరు రీజియన్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్జెడి శ్రీ బి లింగేశ్వర్ రెడ్డి ని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఆయన ఛాంబర్లో కలిసి మున్సిపల్ పాఠశాలల్లో నెలకొన్న పలు సమస్యలపై ప్రాతినిధ్యం చేయడం జరిగింది. జీవో నెంబర్ 84 ప్రకారం సూపర్ విజన్ మరియు అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలు మున్సిపల్ డిపార్ట్మెంట్ నుంచి స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు సంక్రమింప చేసే సందర్భంలో పలు విషయాలను ఆ జీవోలో ప్రస్తావించారని, ముఖ్యంగా మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారని, కానీ



ఇప్పటివరకు నాలుగు సంవత్సరాలుగా 2022 నుండి పీఎఫ్ సౌకర్యం లేక మున్సిపల్ ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆర్జెడి దృష్టికి తీసుకుని వచ్చారు. అదేవిధంగా మున్సిపల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బంది రిటైర్ అయిన సందర్భాలలో ఆయా పోస్టులను మరలా భర్తీ చేయకుండా స్కూల్ ఎడ్యుకేషన్ వారే మీ బాధ్యతలు చూస్తున్నారు కాబట్టి ఆ పోస్టులను వారిచేతనే భర్తీ చేయించుకోవాలని మున్సిపల్ అధికారులు అంటున్నారని, దీనిపై తగిన ఆదేశాలు మున్సిపల్ డిపార్ట్మెంట్ కు ప్రభుత్వం జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పలు పాఠశాలల్లో డే వాచ్మెన్లు లేరని, కంప్యూటర్ ఆపరేటర్లు లేరని, ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని ఆర్జెడి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా 10వ తరగతి స్పాట్ వాల్యూయేషన్ కు సంబంధించిన సమస్యలను ప్రస్తావించగా చాలా వరకు సమస్యలను పరిష్కరించామని, ఇప్పుడు సర్వర్ కూడా వేగంగా పనిచేస్తుందని, కొత్త విధానం ప్రవేశపెట్టినప్పుడు మొదటి రెండు రోజులు కొంత ఇబ్బందులు ఉంటాయని, రేపటినుండి ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గుంటూరు జిల్లా అధ్యక్షులు పి సాయి విశ్వనాథ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ సిహెచ్ పినాకపాణి, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ పి లలిత బాబు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్ వేణుగోపాల్ ,గుంటూరు నగర అధ్యక్షులు కె.వి.రాఘవులు ఉపాధ్యక్షులు టి. రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

**నిజాంపట్నం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** యువతి గర్భం దాల్సిన రోజు నుంచి 1000 రోజుల వరకు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టిన బిడ్డ, తల్లి ఎంతో ఆరోగ్యంగా ఉంటారని పల్లపట్ల సిడిపిఓ అనసూయ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన నిజాంపట్నం సామాజిక ఆరోగ్య కేంద్రంలో పల్లపట్ల ఐసిడిఎస్



ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవం జరిగిన రెండు సంవత్సరాల వరకు పిల్లల మెదడు అభివృద్ధి 80 శాతం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. జంక్, పాకేజ్ ఆహారం వల్ల అనేక ఇబ్బందులు ఉన్నాయని, తల్లి, బిడ్డల పోషణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. డాక్టర్ స్వప్న, డాక్టర్ అనూషలు మాట్లాడుతూ ప్యాకేజ్ ఫుడ్ తినటం వల్ల పిల్లలలో పోషకాహార లోపం, ఏకాగ్రత లోపం, చురుకుదనం లోపిస్తాయన్నారు. స్థానికంగా దొరికే ఆహారపదార్థాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

రేపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త: భట్టి ప్రోలు మ ండలంలోని సూరేపల్లిలో గురువారం నిర్వహించిన మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పలువురు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. సూరేపలికి చెందిన ఉప్పాల నాంచారయ్యకు పట్టాదారు పాసుపుస్తకం పంపిణీ చేసిన అనంతరం రైతు ప్రసంగాన్ని చంద్రబాబు ఆసక్తికరంగా విన్నారు. భూమిపై పూర్తిస్థాయి హక్కు కల్పించడం, రైతుల సంక్షేమానికి పాల్పడుతున్న చంద్రబాబును నాంచారయ్య అభినందించారు. మరో రైతు సుధాకర్ కూడా పట్టాదారుపాసు పుస్తకం అందుకున్నారు. సూరేపల్లి గ్రామంలో 465, గొరిగపూడి గ్రామంలో 535, వల్లభాపురంలో 240, బలిజేపల్లిలో 316, గురివిందపల్లిలో 185 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో పంపిణీ చేశారు.



# దాత సత్యనారాయణ రాజును అభినందించిన చంద్రబాబు

**రేపేల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలోని యాజలికి చెందిన సత్యనారాయణరాజు రహదారి నిర్మాణం కోసం కోటి రూపాయలు విరాళాన్ని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అందజేశారు. భట్టి ప్రోలు మండలంలోని ప్రజావేదిక




కార్యక్రమంలో దాత విరాళాన్ని అందుకున్న సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సత్యనారాయణరాజును అభినందించారు. సత్యనారాయణ రాజును ఆదర్శవంతంగా తీసుకుని దాతలు ముందుకు వస్తే అభివృద్ధి పనులు సంతృప్తికరంగా జరుగుతాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. దాతలు గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే అనంతవర్మ రాజు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారధి, కలెక్టర్ వి.వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణపై సిఎం చంద్రబాబు సంతృప్తి

**రేపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రహదారి ప్రమాదాల నివారణ అంశంపై బాపట్ల జిల్లా పోలీసులు అనుసరిస్తున్న విధానాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరాతీశారు. గురువారం భట్టి ప్రోలు మండలంలోని సూరేపల్లిలో జరిగిన మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజావేదిక పక్కనే ఏర్పాటు చేసిన వివిధ శాఖలకు చెందిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ యంత్రాంగం ఏర్పాటు చేసిన శిరోరక్ష-ప్రాణరక్ష కార్యక్రమానికి సంబంధించిన స్టాల్‌ను పరిశీలించి శాఖాపరంగా తీసుకుంటున్న చర్యలు గురించి ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలను రక్షించడంలో ప్రమాదాలను అరికట్టడంలో బాపట్ల జిల్లా పోలీసులు తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. రోడ్డు ప్రమాదాల వలన సంభవించే మరణాల రేటులో 11.63 శాతం గణనీయమైన తగ్గుదల నమోదైనట్లు బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ వివరించారు. హెల్మెట్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 15వ తేదీ నుండి హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేస్తున్నామని జిల్లా కేంద్రంలో నో హెల్మెట్, నో ఫ్యూయల్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఎస్పీ ఉమామహేశ్వర్ చెప్పడంతో సిఎం చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు భద్రతను బలోపేతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా 6 ప్రత్యేక బృందాలను నియమించి తనిఖీలు ముమ్మరం చేయించామని ఎస్పీ వెల్లడించారు. గత 6 నెలల్లో జాతీయ రహదారుల అధికారులతో కలిసి 20 బ్లాక్ స్పాట్‌లను, 78 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టివ్ బారికేడ్లు తదితర రక్షణ చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ వివరించారు. అలాగే డ్రైవర్ల నిద్ర మత్తును తగ్గించేందుకు ఫేస్‌వాష్ అండ్ గో కార్యక్రమం, అత్యాధునిక డ్రోన్ సర్వైలెన్స్ వంటి పద్ధతులను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు సిఎం




చంద్రబాబు దృష్టికి ఎస్పీ తీసుకువచ్చారు. బాపట్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యలో 9.47 శాతం, రోడ్డు ప్రమాదాల వలన కలిగే మరణాల్లో 11.63 శాతం గణనీయమైన తగ్గుదల ఉన్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, మంత్రులు పార్థసారధి, రవికుమార్, ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భట్టిప్రోలులో 30 పడకల వైద్యశాల ఏర్పాటు చేయాలి

**రేపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** భట్టి ప్రోలులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల వైద్యశాలగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా గురువారం సిఎం చంద్రబాబునాయుడు సమక్షంలో జరిగిన పార్టీ క్యాడర్ సమావేశంలో విజ్ఞప్తి చేశారు. 1000 మంది టిడిపి శ్రేణులతో సిఎం సమావేశమయ్యారు. పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలు, సలహాలిచ్చారు. నాయకులు, కార్యకర్తల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా తూనుగుంట్ల సాయిబాబా వైద్యశాల సమస్యను ప్రస్తావించారు. భట్టిప్రోలులో బిసి రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత సంవత్సరం కృష్ణా నదిలో పడి చనిపోయిన గార్యాల కోటయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం మంజూరు చేయాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, పార్థసారధి, జి.రవికుమార్, ఎమ్మెల్యే అనంతవర్మరాజు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





వ్యవసాయ భూములలోని మొక్క జొన్న పంటలను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి క్యాడర్ సమావేశం అనంతరం హెలిప్యాడ్‌కు చేరుకుని ఉండవల్లికి బయల్దేరి వెళ్ళారు. సిఎంకు మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు వీడ్కోలు పలికారు.

# కూటమి పాలనలోనే ప్రజల సంక్షేమం : మంత్రి అనగాని సత్యప్రసాద్

**రేపల్లె, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** కూటమి పాలనలోనే ప్రజల సంక్షేమం నెరవేరుతున్నదని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. గురువారం భట్టి ప్రోలు మండలంలోని సూరేపల్లి ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల భూములకు రక్షణ కల్పిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. గత పాలకుల పరిపాలనలో ప్రజల సంక్షేమం నీరుగారిపోయిందన్నారు. డిఎస్సీ, అన్నా క్యాంటిన్లు, పెన్షన్ల పెంపు తదితర సంక్షేమ పథకాలను చంద్రబాబు అమలు చేస్తున్నారని చెప్పారు. గత పరిపాలన అవసరమా అని ప్రజలను అనగాని సత్యప్రసాద్ ప్రశ్నించారు. ఎన్నికలలో వాస్తవాలను గమనించి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చినందున ప్రజల సంక్షేమం సాధ్యపడుతున్నదని అనగాని సత్యప్రసాద్ చెప్పారు. రైతులు అందరికీ పట్టాదారు పాసు పుస్తకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత పాలకుల అస్తవ్యస్థ పరిపాలనతోనే రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజల సంక్షేమాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నామని తెలిపారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమం, అభివృద్ధి అనేవి రెండు కళ్ళుగా చంద్రబాబు భావిస్తూ పరిపాలనను అందిస్తున్నారని చెప్పారు. జగన్‌మోహనరెడ్డిని 11 సీట్లకే పరిమితం చేశారని పోలవరం, అమరావతిని నాశనం చేసినందుకే ప్రజల తీర్పు ఆ విధంగా వెల్లడైందన్నారు. లంక గ్రామాలలో పోతార్లంక పథకం, రహదారులు అభివృద్ధిని నాటి టిడిపి పాలనలో నెరవేర్చుకుంటే జగన్ పాలనలో అభివృద్ధి అణగారిపోయిందని గుర్తు చేశారు. 2047 విజన్‌కు తగ్గట్టు ఉద్యానవన పంటలు అభివృద్ధి చేస్తామన్నారు. డ్రెయిన్లపై వంతెనలు శిథిలావస్థలో ఉన్నాయని చెప్పారు. నియోజకవర్గంలో లక్షా 35 వేల ఆయకట్టు ఉందని ఇరిగేషన్, డ్రైయినేజీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆనందబాబు కోరారు. బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అమరావతి రాజధానిగా రాజముద్రకు రాష్ట్రపతి





ఆమోదముద్ర వేశారని అమరావతి అభివృద్ధితోనే రాష్ట్ర ప్రజల సంక్షేమం నెరవేరుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జి మ ంత్రి కొలుసు పార్థసారధి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంఎల్‌సి ఆలపాటి రాజేంద్రప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్రవర్మ రాజు, జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్, జె.సి భావనవశిష్ట, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, సిసిఎల్ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 4 ఇసుక అక్రమ ట్రాక్టర్లు సీజ్

## -ఎస్ఐ యన్.సి ప్రసాద్

**కొల్లిపర, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** కొల్లూరు మండల పరిధిలోని చిలుమూరు నుంచి తెనాలి ఇసుక



అక్రమంగా తరలిస్తున్న 4 ట్రాక్టర్లను కొల్లిపర మండల పరిధిలోని చక్రాయపాలెం వద్ద పట్టుకుని వారి మీద కేసులు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ యన్.సి ప్రసాద్ చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇసుక అక్రమంగా తరలించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్ఐ ప్రసాద్ చెప్పారు.

# రాంబాబుని పరామర్శించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

**చెరుకుపల్లి ,ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ ఆప్కో డైరెక్టర్ దివి రాంబాబుని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ గురువారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. తీవ్ర అనారోగ్య కారణంగా గత నెలలో అత్యవసర వైద్యం చేయించుకున్న దివి రాంబాబుని మంత్రి అనగాని పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ, ప్రభుత్వం



ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు, రావూరి ఆంజనేయులు, పూషడుపు కుమారస్వామి ,కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, పలువురు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం : వైసీపీ ఇంచార్జ్ మోహన్ కృష్ణ

**చెరుకుపల్లి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని త్వరలో ఆదుకుంటామని నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి పీటా నాగ మోహన్ కృష్ణ అన్నారు. గురువారం బాధితులను పరామర్శించి 25 కిలోల బియ్యం, కూరగాయలు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సైకాలజీపై పుస్తకావిష్కరణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్9, ప్రభాతవార్త:** స్థానిక ఉన్నతవిద్యామండలి కార్యాలయంలో వైస్‌చైర్మన్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వీసి ఆచార్య విజయభాస్కర్ సైకాలజీ ఆఫ్ సస్టైనబిలిటీ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయితలు ఏఎన్‌యు సైకాలజీ విభాగం హానరరీ ప్రొఫెసర్ ఆచార్య టి.డి.విమల, విజయవాడలోని ఇగ్నో రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కె.సుమలత, సైకాలజిస్ట్ డాక్టర్ భవిశెట్టి రమేష్‌లను అభినందించారు. ఇటువంటి పుస్తకాలు రావాల్సిన ఆవశ్యకతను విజయభాస్కర్ వివరించారు. చైల్డ్ సైకాలజీలో కౌన్సెలర్ల ప్రాధాన్యత వంటి అంశాలపై పుస్తకాలు రావాలన్నారు. ఈ సందర్భంలో ఏఎన్‌యు పరిశోధకులు జె.అనీల్‌కుమార్, విద్యావిభాగం అధ్యాపకులు డాక్టర్ ఎం.వసంతరావు, హెచ్‌ఆర్‌ఎం అధ్యాపకులు డాక్టర్ కె.మధుబాబు, ఎన్‌టిఆర్ జిల్లా బాలికా శిశు అభివృద్ధి అధికారి విశ్వభారతి, వనదుర్గ, ప్రసాద్, డెల్ఫిన్, సోహన్, మౌనిష్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.




# హిందూ ఫార్మసీ విద్యార్థుల యాత్ర

**గుంటూరు విద్య ఏప్రిల్ 9 ప్రభాతవార్త**

హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 ,ఫార్మాసిటికల్ బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్, ఐపిఏ అమరావతి శాఖ ఆధ్వర్యంలో సంఘం మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ పరిశ్రమ సందర్శనకు వడ్లమూడి వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి నాగభూషణం తెలిపారు. ఈ యాత్రలో కళాశాల ఫార్మా డి రెండో సంవత్సరం విద్యార్థులు మొత్తం 32 మంది పాల్గొన్నారు. విద్యార్థులు సంఘం డైరీ పరిశ్రమలో పాల సేకరణ ప్రక్రియ, పాల పరీక్ష, పాలమాక్సి రైజేషన్, స్టెరిలైజేషన్, ప్రాసెసింగ్ యూనిట్, ఉత్పత్తుల తయారీ, శీతల ప్రదేశంలో నిల్వ చేయడం, పంపిణీ, పరిశుభ్రత ,భద్రపరచడం వంటి ఇత్యాది విషయాలను విద్యార్థులు తెలుసుకున్నారని ప్రిన్సిపల్ ఎంవి నాగభూషణం తెలిపారు. కళాశాల అధ్యాపకులు ఎం ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె శివ జ్యోతి, డాక్టర్ పి జవహర్ బాబు, జి సదాశివరావు ఈ విజ్ఞాన యాత్రను పర్యవేక్షించినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.




# అగ్ని ప్రమాద బాధితులకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం

చెరుకుపల్లి ,ఏప్రిల్ 9, ప్రభాతవార్త : బుధవారం కుంచలవారిపాలెంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత పైనం ఏడుకొండలు రెడ్డి పదివేల రూపాయలు, పంచాయతీ సిబ్బంది మరో 10 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని పంచాయతీ కార్యదర్శి షేక్ గౌస్ రబ్బాని చేతుల మీదగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దొంతిపోయిన శివ నాగేందర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కుంచెల సాంబిరెడ్డి, కుంచెల చెంచు రెడ్డి, కుంచెల స్వామి రెడ్డి, పంచాయతీ విఆర్ఎ తదితరులు పాల్గొన్నారు.



ఫారము-I

ఎన్నికల నోటీసు

రూలు 22 (2) (బి) (vi)

| | |
|---|---|
| 1.సంఘము పేరు,రిజిస్టరు నెం.మరియు చిరునామా | నెం.1387 ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,రథం బజారు,బాపట్ల,బాపట్ల మండలం,బాపట్ల జిల్లా |
| 2.ఎన్నిక విధానము | రహస్య ఓటింగ్ పద్ధతి |
| 3.మొత్తము ఎన్నికలు జరుగు డైరెక్టర్ల స్థానములు | సభ్యుల నుండి : 9 (తొమ్మిది) |
| 4.ఎన్నిక జరుగు ప్రదేశము,తేది,సమయము | ది.26-04-2026<br>సమయం : ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు<br>ప్రదేశం : ది.బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కార్యాలయము ఆవరణలో |
| 5.నామినేషనుల స్వీకరణ,తేది,సమయం,ప్రదేశం | ది.17-04-2026<br>ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కార్యాలయములో<br>సమయం: ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు<br>నామినేషను ఫీజు వివరములు<br>యస్.సి. : రూ 200/- యస్.టి. : రూ.200/- బి.సి. : రూ 400/- (కుల ధృవీకరణ పత్రమును జతపరచవలయును)<br>ఇతరులు : రూ.1,000 |
| 6.నామినేషనుల పరిశీలన తేది,సమయము,ప్రదేశము | ది.18-04-2026<br>ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,బాపట్ల కార్యాలయము<br>సమయం : ఉదయం 10గంటల నుండి |
| 7 సక్రమముగా ఉన్న నామినేషనుల జాబిత ప్రకటన తేది,సమయము,ప్రదేశము | ది.19-04-2026<br>నామినేషనుల పరిశీలన అనంతరము |
| 8.నామినేషనుల ఉపసంహరణ తేది,సమయము ప్రదేశము | ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,బాపట్ల కార్యాలయము<br>ది.19-04-2026<br>సాయంత్రం 5.00గంటల వరకు |
| 9.అంతిమముగా బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రచురించు తేది,సమయము,ప్రదేశము | ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,బాపట్ల కార్యాలయము<br>ది.19-04-2026<br>సాయంత్రం 5.00గంటల తదుపరి<br>ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్,బాపట్ల కార్యాలయము |
| 10. అభ్యర్థులకు ఎన్నికల చిహ్నములు కేటాయించు తేది,సమయము,ప్రదేశము | ది.19-04-2026<br>సాయంత్రం 5.00గంటల తదుపిరి<br>ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,బాపట్ల కార్యాలయము |
| 11.ఏకగ్రీవముగా ఎన్నికైన అభ్యర్థులపేర్లు,ప్రకటించు తేది,సమయము,ప్రదేశము | ది.19-04-2026<br>సాయంత్రం 5.00గంటల తరుపరి<br>ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,బాపట్ల కార్యాలయము |
| 12. పోలింగు జరుగు తేది,సమయము,ప్రదేశము (పోటీ అనికార్యము అయినప్పుడు) | ది.26-04-2026<br>ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు<br>ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,బాపట్ల కార్యాలయములో |
| 13. ఓట్ల లెక్కింపు తేది,సమయము,ప్రదేశము | ది.26-04-2026<br>పోలింగ్ పూర్తి అయిన వెంటనే<br>ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,బాపట్ల కార్యాలయములో |
| 14.ఎన్నికల ఫలితములను ప్రకటించు తేది సమయము,ప్రదేశము | ది.26-04-2026<br>ఓట్ల లెక్కింపు పూర్తి అయిన వెంటనే<br>ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,బాపట్ల ఆవరణలో |
| 15. భర్తీగాని పాలకవర్గ స్థానములను కో-ఆప్షన్ ద్వారా ఎంపక చేసి భర్తీ చేసుకొనుటకు మరియు ఆఫీసు బేరర్ల ఎన్నిక | ది.27-04-2026 ఉదయం 10.00 గంటలకు<br>ది బాపట్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్,బాపట్ల కార్యాలయములో |

గమనిక :
1. బ్యాంకు నోటీసు బోర్డులో ఉంచబడిన ఓటింగుకు అర్హత గల ఓటర్ల జాబితాను పరిశీలించుకోవచ్చును.
2. ఓటింగునకు వచ్చునప్పుడు గవర్నమెంటు వారచే జారీ చేయబడిన గుర్తింపు కార్డును మరియు ప్రభుత్వ నిర్దేశిత ఆధార్ గుర్తింపు కార్డును వెంట తెచ్చుకోవలయును.
3.పోటీ చేయు అభ్యర్థులు షెడ్యూలు కులము,షెడ్యూలు తెగల మరియు వెనుకబడిన తరగతులకు చెందిన వారు తప్పనిసరిగా కుల ధృవీకరణ పత్రమును సంబంధిత అధికారి నుండి పొంది,నామినేషన్ పత్రమునకు జతపరచవలయును,లేనియెడల మెత్తము నామినేషను ఫీజు చెల్లించవలయును.
4.నామినేషను ఫీజు తిరిగి ఇవ్వబడదు.

బాపట్ల
తేది : 10-04-2026

ఎన్నికల అధికారి సంతకము
(కుర్రా వెంకటేశ్వరరావు)
అసిస్టెంట్ రిజిస్ట్రారు ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ (రిటైర్డ్)
ఎన్నికల అధికారి.

# జనగణన 2027 విజయవంతానికి ప్రజలు సహకరించాలి

## నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 9 ( ప్రభాతవార్త ) :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2027 జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గుంటూరు నగర ప్రజలందరూ నగర పాలక సంస్థకు పూర్తిస్థాయిలో సహకరించాలని నగర కమిషనర్ కె.మయూర్




అశోక్ కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తొలిసారిగా జనాభా గణనను పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతుందన్నారు. గుంటూరు నగరంలో కార్పొరేషన్ పరిధిలో ఉన్న గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల పరిధిలో 3 చార్జిల్లో జన గణనకు 1306 మంది ఎన్యూమరేటర్లను, 201 సూపర్వైజరీ అధికారులను నియమించామని తెలిపారు. ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో తమ స్మార్ట్‌ఫోన్లలో ప్రత్యేక మొబైల్ యాప్‌లను ఉపయోగించి వివరాలను నమోదు చేస్తారన్నారు. అలాగే ప్రజలు తమ వివరాలను తామే నమోదు చేసుకునేలా ఖీస్వీయ గణనఖి సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని, se.census.gov.in వెబ్సైటు ద్వారా ఈ సదుపాయం ఈ నెల 16 నుండి 30 వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఇలా ప్రజలు స్వయంగా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తదుపరి దశలో ధృవీకరిస్తారన్నారు. మొదటి దశ నిర్వహణకు సంబంధించి నగర పరిధిలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని, ఎన్యూమరేటర్లకు ఈ నెల 15 నుండి 17 వరకు తొలి బ్యాచ్, 21 నుండి 23 వరకు తుది బ్యాచ్ లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణలో డేటా సేకరణ విధానం, మొబైల్ యాప్ వినియోగం, ల్యాండ్ మార్కుల గుర్తింపుతో పాటు డేటా భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నామన్నారు. జన గణన కోసం ఏ విధమైన డాక్యుమెంట్స్ అవసరం లేదని, కేవలం ఇంటిలోని వారు ఇచ్చే సమాచారంను ఎన్యూమరేటర్లు మొబైల్ యాప్ లో అప్ లోడ్ చేస్తారని పేర్కొన్నారు. సేకరించిన సమాచారం అత్యంత గోప్యంగా ఉంచబడుతుందని కమిషనర్ స్పష్టం చేశారు.

# పాత విధానంలోనే ఏపీ ఓపెన్ టెన్త్, ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం

**గుంటూరు విద్య ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** ఈనెల 11వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఏపీ ఓపెన్ టెన్త్ ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం పాత విధానంలోనే జరగనున్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ స్కూల్ డైరెక్టర్ ఆర్ నరసింహారావు విడుదల చేసిన ఉత్తర్వులలో తెలిపారు. ఆ మేరకు అన్ని జిల్లాల జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆయన తగిన ఉత్తర్వులను పంపారు. రెగ్యులర్ ఎస్ ఎస్ సి జవాబు పత్రాల మూల్యాంకనం పైలట్ ప్రాజెక్టు కింద టాబ్లెట్ బేస్డ్ డిజిటల్ మార్క్స్ ఎంట్రీ సిస్టం విధానంలో కొనసాగుతుంది. అయితే ఈ విధానం ఈ ఏడాదికి ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ టెన్త్ ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనకు అమలు పరచడం లేదు. ఈ నేపథ్యంలో పాత విధానంలోనే మూల్యాంకనం కొరకు తగిన చర్యల నిమిత్తం రాష్ట్ర ఓపెన్ స్కూల్ డైరెక్టర్ ఆర్ నరసింహ రావు ఆయా క్యాంపు కేంద్రాల్లో మూల్యాంకనం జరిగే విధంగా ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈనెల 11వ తేదీన ప్రారంభమై 15వ తేదీతో మూల్యాంకనం పూర్తి కానున్నది.

# హిందూ కళాశాల బీసీఏ కోర్సు విద్యార్థి చక్రధర్ కి ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగ అవకాశం

**గుంటూరు విద్య ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** హిందూ కళాశాల అమరావతి రోడ్డు క్యాంపస్లో బీసీఏ మూడవ సంవత్సరం చదువుతున్న , విద్యార్థి చక్రధర్ ప్రాంగణ నియామకం లో భాగంగా, ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీస్ లో నియామకం కావటం చాలా అభినందనీయమని , హిందూ కళాశాల పాలకమండలి కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి అన్నారు. చక్రధర అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ , హిందూ కళాశాలలో ఇంజనీరింగ్ తో పాటు అందరూ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన అన్ని రకాల తర్ఫీదులను ఇస్తున్నామని, దీనిని విద్యార్థులందరూ వినియోగించ




ుకొని , చక్కగా ప్రాంగణ నియామకాలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. కళాశాలలో ప్రాంగణ నియమకాలకు సంబంధించి మాదిరి ఇంటర్వ్యూలను నిపుణుల పర్యవేక్షణలో నిరంతరము నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు .అమరావతి రోడ్ హిందూ కళాశాల క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ పి ఎం ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థుల కు వచ్చిన అవకాశాలను చక్కగా అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు .డిగ్రీ కంప్యూటర్ విభాగపు ఇన్చార్జి డాక్టర్ ఏ. మంజుశ్రీ మాట్లాడుతూ, క్రమశిక్షణతో మెలిగితే విద్యార్థులు చక్కటి విజయాలను సొంతం చేసుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ విభాగపు అధిపతి శిరీష , ప్లేస్మెంట్ ట్రైనింగ్ అధికారి యశస్వి, అధ్యాపకులు జాకబ్, ఉమాశ్రీ మరియు చక్రధర్ తల్లిదండ్రులు అలాగే పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై చక్రధరును అభినందించారు.

# పూర్తిగా డిజిటల్ విధానంలో జన గణన

## డిఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజా వలి

**గుంటూరు ఏప్రిల్ 9 ప్రభాత వార్త ప్రతినిధి :** జనాభా గణన పూర్తిగా డిజిటల్ విధానంలో జరుగుతుందని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి అన్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు జన గణనపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఫిరంగిపురం, మేడికొండూరు మండలాల్లో డిఆర్ఓ గురువారం పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న తొలి జనాభా గణనగా ప్రత్యేకత సంతరించుకుందన్నారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు ప్రజలకు స్వీయ గణన అందుబాటులో ఉంటుందన్నారు. స్వీయ గణన ద్వారా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు పక్కాగా ధృవీకరించాలని స్పష్టం చేశారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2027 జనాభా గణన రెండు దశల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొదటి దశగా ఇండ్ల జాబితా మరియు గృహ గణన నిర్వహించాలని చెప్పారు. ఇందులో ప్రతి ఇంటి వివరాలు, గృహ పరిస్థితులపై సమాచారం సేకరించడం జరుగుతుందని అన్నారు. రెండవ దశగా జనాభా గణన చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎన్యూమరేటర్లు తమ స్మార్ట్‌ఫోన్లలో ప్రత్యేక మొబైల్ యాప్‌లను ఉపయోగించి వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. మొదటి దశకు సంబంధించి అవసరమైన అన్ని ప్రాథమిక ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు, ఫీల్డ్ ట్రైనర్లను ఎంపిక చేసి, వారికి తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందని, మండలాలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో ఎన్యూమరేషన్ బ్లాకులు గుర్తించి, వాటికి అనుగుణంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరిగిందని చెప్పారు. ఎంపికైన సిబ్బందికి ఏప్రిల్ 9 నుండి నెలాఖరు వరకు నాలుగు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణలో ఫీల్డ్ స్థాయిలో డేటా సేకరణ విధానం, మొబైల్ యాప్ వినియోగం, పరిధుల గుర్తింపు, ల్యాండ్‌మార్కుల గుర్తింపు, డేటా భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల నుండి నేర్చుకోవాలి

## -నూతనంగా ఎంపికైన న్యాయమూర్తులకు సూచన

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కళ్యాణ్ చక్రవర్తి

**గుంటూరు లీగల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** న్యాయవాదుల నుండి ఎంతో సబ్జెక్టును న్యాయమూర్తులు నేర్చుకోవాలని, అన్ని అంశాలు, చట్టాలు తమకు తెలుసు అనుకోకూడదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. గుంటూరు జిల్లా బార్ అసోసియేషన్ల ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం, ఇటీవల నూతనంగా ఎంపికైన జూనియర్ సివిల్ జడ్జీలకు సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గుంటూరు బార్ అసోసియేషన్ లో జరిగిన సభకు బార్ అధ్యక్షుడు మధిర నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. న్యాయమూర్తి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ చట్టాల పరిధి చాలా విస్తృతమైనదని, ఎంత నేర్చుకున్నా, తెలుసుకున్నా, మిగిలి ఉంటుందని తెలిపారు. ఎప్పటికప్పుడు కొత్త చట్టాలను పరిగణలోకి తీసుకుంటూ న్యాయవాదుల నుండి కూడా తెలుసుకోవలసిన పలు అంశాలు ఉంటాయన్నారు. చట్టాల పరిధికి లోబడి న్యాయానికి అన్యాయం జరగకుండా చూడాలని సూచించారు. బార్ ప్రధాన కార్యదర్శి నారదాసు వీరమణి ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన న్యాయమూర్తులు అవ్వారి వెంకట నాగ మహాలక్ష్మి గాయత్రి, షేక్ రేష్మ, సాతులూరి యమున, లోకం సాయి శ్వేత, వట్టికుటి దివ్య చౌదరి, ఇమ్మడిశెట్టి ఎల్లమందరావులను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, జి శాంత కుమార్, సీనియర్ న్యాయవాదులు చెరుకూరి సత్యనారాయణ, సయ్యద్ బాబు, నర్రా శ్రీనివాసరావు, బార్ సంయుక్త కార్యదర్శి ఏసు ప్రసాద్, కోశాధికారి ఆకుల లక్ష్మీ సుజాత, కార్యవర్గ సభ్యులు సిద్ధా సత్యనారాయణ, ముప్పాళ్ళ సత్యసాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై అడ్డుగా భవన నిర్మాణాల మెటీరియల్ వేస్తే కఠిన చర్యలు

## నగర కమిషనర్ కే మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** నగరంలో రోడ్లపై అడ్డుగా భవన నిర్మాణాల మెటీరియల్ వేస్తే కఠిన చర్యలు తప్పవని సంబంధిత ఏరియాల టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్



హెచ్చరించారు.భవన నిర్మాణానికి సంబంధించి మెటీరియల్, వ్యర్థాలు 48 గంటల్లోగా స్వచ్ఛందంగా తొలగించుకోవాలి ఆయన డెడ్ లైన్ విధించారు. గుంటూరు నగరంలో ట్రాఫిక్ కి, ప్రజల రాకపోకలకు అడ్డుగా రోడ్లపై ఉన్న ఇసుక, కంకర వంటి మెటీరియల్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. ఈ భవన నిర్మాణ మెటీరియల్, వ్యర్థాలను 48 గంటల్లోగా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేకుంటే నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందే తొలగించి, భారీ అపరాధ రుసుం విధిస్తారని కమిషనర్ స్పష్టం చేశారు. నగరంలోని రహదారులపై భవన నిర్మాణ వ్యర్థాలను పారబోయడం, నిర్మాణ సామాగ్రిని అడ్డదిడ్డంగా ఉంచి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడంపై ప్రజల నుండి విరివిగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. నగరంలో ప్రజల రాకపోకలకు,వాహన చోదకులకు ఎటువంటి ఇబ్బందులు కల్గించేలా రోడ్లను ఆక్రమించి వ్యర్థాలను వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశామన్నారు. కొందరు గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం చేసుకున్నప్పటికీ నిర్మాణ సామాగ్రి రోడ్ల మీదనే వేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై వ్యర్థాలను ఉంచితే, పట్టణ ప్రణాళిక అధికారులు,వార్డు కార్యదర్శులు తక్షణమే స్పందించి సదరు భవన యజమానులపై భారీగా అపరాధ రుసుం విధిస్తారని స్పష్టం చేశారు. అలాగే భవన నిర్మాణ వ్యర్థాలను మున్సిపల్ అధికారులు సూచించిన నిర్ణీత ప్రాంతాల్లోనే పారబోయాలని సూచించారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన

**గుంటూరు క్రైమ్,ఏప్రిల్9,ప్రభాతవార్త:** "సైబర్ నేరాలను జయించడానికి ఐక్యంగా"అనే నినాదంతో గురువారం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో "బ్యాంకర్లతో సమన్వయ సమావేశం"నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అధ్యక్షత వహించి, సైబర్ నేరాలను అరికట్టడంలో బ్యాంకులు,పోలీస్ శాఖల మధ్య సమన్వయం ఎంత ముఖ్యమో వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా, ముఖ్యంగా గుంటూరు జిల్లాలో డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లు, వాట్సాప్/ఫేస్‌బుక్ ఇంపర్సనేషన్, ఫిషింగ్, ఫేక్ లోన్ యాప్స్, ఓటీపీ మోసాలు, మ్యూల్ అకౌంట్స్, హనీ ట్రాప్ వంటి సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు తమ కష్టార్జిత డబ్బును కోల్పోతున్న నేపథ్యంలో, బ్యాంకులు,పోలీస్ శాఖలు కలసి పనిచేయడం అత్యవసరమని పేర్కొన్నారు.సైబర్ మోసాల తాజా ట్రెండ్‌లపై అవగాహన,బ్యాంక్ పోలీస్ మధ్య రియల్ టైమ్ డేటా షేరింగ్ వ్యవస్థ,మోసాలపై వేగంగా స్పందించే క్విక్ రెస్పాన్స్ మెకానిజం,మ్యూల్ అకౌంట్లను గుర్తించే ప్రత్యేక చర్యలు,ఏటీఎం, బ్యాంక్ ప్రాంగణాలలో సీసీటీవీ వ్యవస్థ బలోపేతం,ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణ పలు అంశాలపై చర్చించారు.సైబర్ మోసాలకు సంబంధించిన అనుమానాస్పద ఖాతాలను వెంటనే ఫ్రీజ్ చేయాలి,కోర్టు ఆదేశాలు వచ్చిన వెంటనే అకౌంట్లను అన్‌ఫ్రీజ్ చేయాలి,బాధితులకు 1930 హెల్ప్‌లైన్,cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు నమోదు చేయడంలో సహాయం చేయాలి,ఎన్.సి.ఆర్.పి నంబర్‌ను కేసుగా పరిగణించి బాధితులకు పూర్తి సమాచారం అందించాలి.పోలీస్ నుంచి వచ్చే 94 తీవిళీ, 196 తీవిళీ నోటీసులకు తక్షణ స్పందన ఇవ్వాలి,..2 లక్షల కంటే ఎక్కువ ట్రాన్సాక్షన్లపై వివరాలు తెలుసుకుని అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలి,కేవైసి ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలి,అకౌంట్లలో అకస్మాత్తుగా భారీ డబ్బు జమైతే ఖాతాదారుని సంప్రదించి ధృవీకరించాలని సూచించారు .గుంటూరు జిల్లాలో ప్రతిరోజు సుమారు ..20 లక్షల వరకు సైబర్ మోసాలు జరుగుతున్నాయి.అదే విధంగా ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద రోజుకు సుమారు ..2 కోట్లు వరకు నష్టం జరుగుతున్నట్లు అంచనా అన్నారు.ఇంటి వద్ద పనిచేస్తే ఎక్కువ జీతం ఇస్తామనే ప్రకటనలను నమ్మవద్దు,లోన్ కోసం ముందుగా డబ్బు అడిగితే మోసం అని గుర్తించాలి,ఓటీపీ లను ఎవరితోనూ పంచుకోవద్దు,అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దు,తెలియని ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్స్‌లో డబ్బు పెట్టవద్దు,డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులను నమ్మవద్దు,సోషల్ మీడియా ద్వారా వచ్చిన గిఫ్ట్/డబ్బు అభ్యర్థనలను తిరస్కరించాలి,మ్యాట్రిమోనీ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి,తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామనే ప్రకటనలను నమ్మవద్దు,ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని ఇతరులకు తెలియజేయాలని హెచ్చరికలు జారీ చేశారు.

ఎస్. జోహార్ (డిప్యూటీ జనరల్ మేనేజర్ రీజినల్ హెడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) మాట్లాడుతూ,పోలీస్ శాఖతో పూర్తి సహకారం అందించి సైబర్ నేరాలను అరికట్టడంలో భాగస్వామ్యం అవుతామని తెలిపారు.

ఎస్బీఐ ఏజీఎం కుంజబాన్ బాగ్ మాట్లాడుతూ, బ్యాంకులు,పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేస్తే బాధితులకు త్వరితగతిన న్యాయం జరుగుతుందని చెప్పారు.పి. కృష్ణారెడ్డి (అసిస్టెంట్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్) మాట్లాడుతూ, సైబర్ నేరాల నుండి ప్రజలను కాపాడేందుకు పోలీస్ శాఖ,ఇతర ప్రభుత్వ సంస్థలతో ఎల్లప్పుడూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు రక్షణ కల్పిస్తామని తెలిపారు.సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీస్ శాఖతో పాటు బ్యాంకులు, ప్రజలు కలిసి పనిచేయడం ద్వారానే సమర్థవంతమైన ఫలితాలు సాధ్యమవుతాయి.ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి,అనుమానాస్పద విషయాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.

ఈ సమావేశానికి సుమారు 60 మంది బ్యాంక్ ప్రతినిధులు (మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది ) హాజరయ్యారు. కార్యక్రమంలో ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా,ఎస్బీ డి.ఎస్.పి శ్రీనివాస రావు,ఇన్స్పెక్టర్ రాంబాబు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌లో మెరుగైన సేవలందించాలి

## జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ కార్పొరేషన్,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** అన్న క్యాంటీన్‌లో ప్రజలకు అందిస్తున్న సేవలు మెరుగ్గా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్



లక్ష్మీశా ఆదేశించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్,మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి అయిన ఆయన గురువారం ఉదయం హెచ్‌బి కాలనీలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌కు వచ్చే ప్రజలతో తానే నేరుగా మాట్లాడి, అందిస్తున్న ఆహారంలో నాణ్యత,పారిశుధ్య నిర్వహణ,మౌలిక సదుపాయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.అనంతరం క్యాంటీన్ వెలుపల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులను వినియోగించడం గమనించిన ఆయన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి హానికరమని, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. పర్యావరణహితమైన ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగిస్తూ మజ్జిగ పంపిణీ చేయాలని సూచించారు.క్యాంటీన్ పక్కనున్న పార్కులో జరుగుతున్న నిర్వహణ పనులను కూడా ఆయన పరిశీలించారు. పార్కు నిర్వహణకు ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారు,వారు ప్రతి రోజు ఏ సమయాల్లో హాజరవుతారు వంటి వివరాలను అధికారులనడిగి తెలుసుకున్నారు. పార్కు శుభ్రత,నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు.

# అనుమానస్పద స్థితిలో కుళ్ళిపోయిన మృతదేహం గుర్తింపు

**కంచికచర్ల ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల పరిధిలోని పరిటాల గ్రామ హైవే పక్కన ఉన్న ఆంజనేయ స్వామి గుడి సమీపాన ఉన్న ముళ్ళకంప పొదలో కుళ్ళిన స్థితిలో ఒక మగ శవం ఉన్నట్లు ది.9.4.2026 గురువారం కంచికచర్ల పోలీస్‌లకు అందిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా మృతి చెందిన వ్యక్తి హైదరాబాద్‌లోని కాప్రాకు చెందిన చంపేటి మాల కొండయ్య 55 సంవత్సరాలు సన్‌ఆఫ్ పెద్ద మాల కొండయ్య అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య స్వరూప తెలియజేసింది. సదరు మృతుడు మాల కొండయ్య పై మార్చి 26 తేదీన హైదరాబాద్‌లోని



కుషాయి గూడ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు అయి ఉన్నది. సదరు మృతుడి భార్య స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంచికచర్ల పోలీస్ వారు అనుమానస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కంచికచర్ల ఎస్సై విశ్వనాథ్ తెలియజేశారు.

# మత్తు, మారకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేద్దాం

**గుంటూరు విద్య ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** రోజు రోజుకి మత్తు మహమ్మారి రాష్ట్రాన్నే కాదు దేశాన్ని, దేశయువతను చెడు మార్గంలో మళ్లించే విధంగా పెద్ద పెద్ద యూనివర్సిటీ ల దగ్గరనుండి చిన్న స్థాయి కళాశాలలు, స్కూల్సా వరకూ వ్యాపించింది. దీనిని అరికట్టెందుకే మా చిన్న ప్రయత్నం అందుకే అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్న చేస్తున్న ఈ సైకిల్చే యాత్రే ఈ ఖీఖీదండి మార్చ్ 2.వీఖీఖీ అని ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగం కన్వీనర్ శ్రీ లలిత తెలిపారుఈ సందర్భంగా ఈనెల 6 న ఎస్. వి



యూనివర్సిటీ , తిరుపతినుండి ప్రారంభమైన ఈ యాత్ర నెల్లూరు, ఒంగోలు, బాపట్ల మీదుగా ఏప్రిల్ 13 న గుంటూరు జిల్లాకు చేరుకుంటుంది, అనంతరం విశాఖపట్నం వరకూ సాగి గీతం యూనివర్సిటీ సదస్సు తో ముగుస్తుందనీ పేర్కొన్నారు . ఇక్కడ వడ్లమూడిలో ప్రముఖ విజ్ఞాన్ఇంజనీరింగ్ కళాశాల, ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల లో సదస్సులు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం సంభందించి స్థానిక ప్రజా ప్రతినిధులు సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ మరియూ జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ చే వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి ఆహ్వాన పత్రిక అందజేయటం జరిగిందని సంస్థ ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగం కన్వీనర్ వుల్లూరి శ్రీలలిత తెలిపారు . ఈ నెలాఖరున విజయవాడ లో జరుగు ఈ దండి మార్చ్ 2.వీ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా విచ్చేస్తారు అని రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్తె వుల్లూరి శ్రీలలిత తెలిపారు

# గర్భిణీలకు బలమైన ఆహారం అందించిన చైతన్య సమితి

**అమరావతి,ఏప్రిల్9,ప్రభాతవార్త :** గత సంవత్సర కాలంగా గర్భిణీలకు ప్రతినెలా తొమ్మిదవ తేదీన జన చైతన్య సమితి ఆధ్వర్యంలో బలమైన ఆహారాన్ని అందిస్తున్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి



విజయ భెన్ని బాబు మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలంటే తల్లి బలమైన ఆహారం తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి నెల పండ్లు ప్రోటీన్ గల ఆహారము పాలు రాగిజావ గుడ్డు స్వీట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. స్వచ్ఛందంగా తమ సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి సిబ్బంది అనిల్ సాంబశివరావు సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కంచికచర్ల ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** కంచికచర్ల పట్టణంలో ది.08.04.2026 వ తేదీన బుధవారం అర్థరాత్రి సమయంలో కంచికచర్ల వాటర్ ప్లాంట్ వెనుక బజార్‌లోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారు అనే పక్కా సమాచారం మేరకు కంచికచర్ల ఎస్సై 2 నాని నరేంద్ర తన సిబ్బందితో కలిసి పేకటా ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3850/- రూపాయ నగదు మరియు పేకాట ఆడే పేకలను స్వాధీన చేసుకొని వారిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసిన కంచికచర్ల ఎస్సై విశ్వనాథ్.



# కాల్పుల విరమణ తాత్కాలిక ఉపశమనంగా మాత్రమే చూడాలి

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 9,ప్రభాతవార్త :** 40రోజులపాటు తీవ్ర ఆందోళనకు గురిచేసిన యుద్ధంలో రెండు వారాల పాటు కాల్పుల విరమణకు అంగీకారం కుదిరినట్లు చేసిన ప్రకటన తాత్కాలిక ఉపశమనంగా మాత్రమే చూడాలని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వక్తలు విజ్ఞప్తి చేశారు.సంస్థ కార్యాలయంలో కాల్పుల విరమణ --యుద్ధం ముగింపు కి సంకేతమా? అన్న అంశంపై పాల్గొన్నవారు ప్రసంగించారు.సమావేశంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ కాల్పుల విరమణ ప్రకటనతో ప్రపంచ దేశాలు ఊపిరిపీల్చుకున్నాయని ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు తగ్గుముఖం పట్టడం రవాణా మార్గాలు కొంతవరకు సాఫీ కావడం వంటి పరిణామాలు చోటు చేసుకుంటాయన్నారు.విశ్లేషకులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ 4రోజుల్లో తేల్చేస్తానంటూ ఇరాన్‌పై ఒంటికాలితో దుమికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కి 40రోజుల తర్వాత గానీ తత్వం బోధపడలేదన్నారు.యుద్ధం ఆపడానికి చైనా కీలకపాత్ర పోషించిందని అయితే పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించిందనే విషయం మన దేశానికి సిగ్గుచేటైన విషయమన్నారు.సమావేశంలో న్యాయవాది అవధానుల హరి,సీనియర్ సిటిజన్స్ నాయకులు ఆర్.వేంకటరత్నం తదితరులు ప్రసంగించారు.




# డొక్కు అద్దెబస్సులు మాకొద్దు బాబోయ్

## ఆర్టీసి సంస్థ బస్సులు నడవాలి

**ఎ కొండూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** విజయవాడ పండిట్‌నెహ్రూ బస్టాండ్ నుండి ఇబ్రహీంపట్నం మైలవరం ఎ కొండూరు మండలం చీమలపాడు, కుదప మీదుగా విసన్నపేట నడిచే ప్రైవేటు అద్దె బస్సులు వేళలు పాటించడం లేదని ఈ రూటులో తిరుగుతున్న ఈ హైర్ బస్సులు సరైన కండీషన్‌లో లేవని ఇటీవలి కాలంలో టైర్లు పంక్చర్లు అవ్వడం ఇంకా ఇతర సమస్యలతో ఈ బస్సులు ఎక్కడ పడితే ఆగిపోతుండటంతో సకాలంలో గమ్యానికి చేరుకోలేకపోతున్నామని ఈ ప్రాంత ప్రయాణీకులు స్త్రీశక్తి మహిళలు ఆరోపించారు. ఈ ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ రూటులో ఈ డొక్కు అద్దె బస్సుల స్థానంలో ఆర్టీసి సంస్థకు చెందిన బస్సులు నడిపి తమ కష్టాలను తొలగించాలని చీమలపాడు రుద్రవరం కుదప కొనపరాజు పర్వ, విసన్నపేట ప్రాంత ప్రజలు విజయవాడ ఆర్టీసి చైర్మన్‌కు ఆర్ఎంకు విజ్ఞప్తి చేశారు.

